RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 132 పేజీలు - 08 గురువారం 09 ఏప్రిల్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

## 40 రోజుల యుద్ధంతో ఏం సాధించారు

- కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా



**తొలి అక్షరం/శ్రీనగర్,ఏప్రిల్ 8:** ఇరాన్‌పై 40 రోజుల యుద్ధంతో అమెరికా ఏమి సాధించిందని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ప్రశ్నించారు. హోర్ముజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు సిద్ధంగా ఉండాలనే షరతుపై మధ్యప్రాచ్యంలో రెండు వారాల కాల్పుల విరమణకు అంగీకరించిన సంగతి తెలిసిందే. కాల్పుల విరమణలో భాగంగా వ్యూహాత్మక హోర్ముజ్ జలసంధిని తిరిగి తెరిచారన్న మీడియా నివేదికలపై బుధవారం ఆయన స్పందించారు. యుద్ధ ప్రారంభం కావడానికి ముందే ఆ మార్గం 'తెరిచి వుండటంతో పాటు స్వేచ్ఛగా అందుబాటులో' ఉందని అన్నారు. ఈ 39 రోజుల యుద్ధం అమెరికా ఏమి సాధించిందని ఎక్స్‌లో పేర్కొన్నారు. 'అన్యాయమైన యుద్ధం' అని హ్యాష్ టాగ్ పోస్ట్ చేశారు.

# ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి....

**ప్రాధాన్య రంగాలను మీరే ఎంచుకోండి...**

**అవసరమైన సహకారం మేం అందిస్తాం...**

**సిఎస్ఆర్ నిధులపై కంపెనీల ప్రతినిధులతో రేవంత్ రెడ్డి**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 8:** సమాజాభివృద్ధికి చేసేది ఖర్చుగా కాకుండా భాగస్వామ్యంగా చూడాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి వివిధ కార్పొరేట్ కంపెనీల ప్రతినిధులతో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి బుధవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కంపెనీలు సీఎస్ఆర్‌కు చేస్తున్న వ్యయం వందకు వంద శాతం సత్ఫలితాలు ఇచ్చేలా ఉండాలన్నారు. తమ ప్రభుత్వం విద్యా, వైద్యం, జల వనరుల సంరక్షణకు ప్రాధాన్యం ఇస్తుందని తెలియజేశారు. కంపెనీలు వీటితో పాటు తమకు ఇష్టమైన ఏ రంగాన్నైనా ఎంచుకొని సీఎస్ఆర్ నిధులు వినియోగించాలని సూచించారు. ప్రభుత్వంతో పాటు కంపెనీలు కలిపి చేసే వ్యయంతో తెలంగాణ విద్యార్థులను ప్రపంచ స్థాయి నైపుణ్యం ఉన్న వారిగా తీర్చిదిద్ది భవిష్యత్ అవకాశాలను వారు అందిపుచ్చుకునేలా తయారు చేయగలమని సీఎం అన్నారు. విద్యపై పెట్టే వ్యయాన్ని తాము భవిష్యత్ తరాలపై పెట్టే పెట్టుబడిగా భావిస్తున్నామని సీఎం తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థుల సంఖ్యలో హైదరాబాద్ నగరంలోనే 44 శాతం ఉన్నారని.. వారికి నాణ్యమైన విద్య అందించాల్సిన బాధ్యత మన అందరిపైన ఉందన్నారు. కంపెనీలు స్థానికంగా ఉన్న అన్ని మౌలిక వసతులను వినియోగించు కుంటున్నందున తమ సీఎస్ఆర్ నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని మిగతా2లో...



## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

**ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీ**


**రూ.41,533.81 కోట్లు కేటాయింపు**

**జైపూర్ మెట్రో ఫేజ్-2కు ఆమోదం**

**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఏప్రిల్ 8:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారంనాడు జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 5 కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఖరీఫ్ సీజన్ కోసం న్యూట్రియెంట్ బేస్డ్ సబ్సిడీగా రూ.41,533.81 కోట్లు కేటాయించారు. ఇది 2025 ఖరీఫ్ సీజన్‌లో బడ్జెటరీ కేటాయింపుల కంటే రూ.4,313 కోట్ల రూపాయలు అధికం. 2025 ఖరీఫ్ బ్జడెట్ రూ.37,216.15 కోట్లుగా ఉంది. కాగా, జైపూర్ మెట్రో ఫేజ్-2కు కేంద్ర క్యాబినెట్ తాజాగా ఆమోదం తెలిపింది. రూ.13,038 కోట్లతో ఈ ప్రాజెక్టు చేపడతారు. ప్రహ్లాద్‌పుర నుంచి తోడి-మోడ్ వరకూ 36 స్టేషన్లను కలుపుతూ 41 కిలోమీటర్ల పొడవైన నార్త్-సౌత్ మిగతా2లో...

రెండు వారాల పాటు కాల్పుల

# విరమణ: డోనాల్డ్ ట్రంప్



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 8:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్‌పై అర్ధరాత్రి జరగాల్సిన దాడులను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు సోషల్‌మీడియా వేదికగా ప్రకటించారు. రెండు వారాల పాటు కాల్పుల విరమణ అమల్లో ఉంటుందని తెలిపారు. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సైన్యాధ్యక్షుడు ఆసిమ్ మునీర్‌తో చర్చల అనంతరం ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇరాన్‌పై ఈ రాత్రి జరగాల్సిన దాడులను నిలిపివేయాలని వారు చేసిన ప్రతిపాదనను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా చెప్పారు. హోర్ముజ్ జలసంధిని తక్షణమే తెరవాలన్న షరతుకు లోబడి రెండు వారాల గడువు ఇచ్చేందుకు, కాల్పుల విరమణకు అంగీకరించానని ట్రంప్ తెలిపారు. ఇరాన్ నుంచి 10 సూత్రాలతో ఒక ప్రతిపాదన అందిందని.. దానిపై సానుకూలంగా చర్చలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. గతంలో ఉన్న వివాదాస్పద అంశాల్లో చాలా వాటిపై రెండు దేశాల మధ్య అంగీకారం కుదిరిందని తెలిపారు. ఈ రెండు వారాల వ్యయధిలో తుది ఒప్పందం కుదిరే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు.




## సిఎం రేవంత్‌తో ఘనా హైకమిషనర్ భేటీ

**- సిఎంతో భేటీ అయిన టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 8:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఘనా హైకమిషనర్ క్వాసి ఒబిరి-డాన్సో మర్యాదపూర్వకంగా కలిసిన రిపబ్లిక్ ఆఫ్ మిగతా2లో...

## యధాతథంగా కీలక వడ్డీరేట్లు

- ఆర్‌బిఐ గవర్నర్ మల్హోత్రా



**తొలి అక్షరం/ముంబై,ఏప్రిల్ 8 :** కీలక వడ్డీ రేట్లను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వరుసగా రెండోసారి కూడా యధాతథంగా ఉంచింది. ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా తాజాగా వెల్లడించారు. ఈసారి కూడా రెపో రెటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నామని ప్రకటించారు. దేశ ఆర్థిక వృద్ధిపై ఆశావహ అంచనాలు వెల్లడించిన ఆర్బీఐ గవర్నర్, అంతర్జాతీయ పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్బీఐ రెపో రేట్లను ఆర్బీఐ యధాతథంగా ఉంచడం వరుసగా ఇది రెండోసారి. గత ఫిబ్రవరిలో మిగతా2లో...

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

**విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం**

**తీర్పును 22కు వాయిదా వేసిన హైకోర్టు**




## ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఎటిఎం

**ఢిల్లీకి గులంగిరీ చేస్తోన్న రేవంత్ ప్రభుత్వం**

**కొత్త పార్టీతో సామాన్యలకు అండగా నిలుస్తాం**

**కాంగ్రెస్ అవినీతిపై ఇక నిరంతరంగా నిలదీస్తాం**

**ఏప్రిల్ 25 చరిత్రను మార్చే రోజు అవుతుంది**

**జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు**







## మంత్రులపై బురదజల్లడమే బిఆర్ఎస్ పని...

**వారికున్న బురదను మాకు అంటించాలని యత్నం**

**నాదర్ గుల్, వట్టినాగులపల్లి భూములుపై నిందలు**

**హరీష్‌కు వాటా దక్కక పోవడంతో ఇప్పుడు విమర్శలా**

**మండిపడ్డ మంత్రి పొంగులేటి**



## కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు

**సరైన మెయింటెనెన్స్ లేకుండా చేస్తే ఎలా?**

**మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 8:** కాళేశ్వరానికి సంబంధించి భారీ నీటిపారుదల మోటార్లను ధ్వంసం చేసే కుట్ర సాగుతోందంటూ కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజమెత్తారు. భారీ నీటిపారుదల మోటార్లను ఇష్టానుసారంగా ఆన్, ఆఫ్ చేయడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు.ప్రాజెక్టుల్లోని భారీ మోటార్లను నిబంధనలకు విరుద్ధంగా పదే పదే ఆన్, ఆఫ్ చేస్తూ అశాస్త్రీయంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇలా చేస్తే వైబ్రేషన్స్ వచ్చి పంపులు, ఇంప్లర్స్, మోటార్స్ పాడయ్యే మిగతా2లో...

## తెలంగాణలో మరో రెండు ఎయిర్‌పోర్టులు

**వరంగల్, ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టులకు త్వరలో శంకుస్థాపన**

**వెల్లడించిన కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు**



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 8:** తెలంగాణ ప్రజలకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు గుడ్ న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో మరికొన్ని రోజుల్లో రెండు నూతన విమానాశ్రయాలు నిర్మించబోతున్నట్లు ప్రకటించారు. వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల్లో ఎయిర్‌పోర్టులు నిర్మించనున్నట్లు తెలిపారు. వరంగల్ విమానాశ్రయానికి మూడు నెలల్లో శంకుస్థాపన జరగనుందని కేంద్ర మంత్రి శుభవార్త చెప్పారు. అలాగే ఆదిలాబాద్‌లోనూ మరో కొత్త ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని కేంద్ర రక్షణ శాఖ నిర్ణయం తీసుకుందని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

మిగతా2లో...

## ఖర్చుగా కాదు... భాగస్వామ్యంగా చూడండి....

(మొదటి పేజీ తరువాయి)

అదే ప్రాంత అభివృద్ధికి కేటాయించాలన్నారు. సీఎస్ఆర్ నిధుల వినియోగంలో ఇప్పటి వరకు సరైన విధానం లేనందున తాము ఒక ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఇందుకు నియమించామని సీఎం తెలిపారు. కంపెనీల ప్రతినిధులు ఆయనతో సమన్వయం చేసుకొని తమకు ఆసక్తి ఉన్న విద్యా, వైద్యం, జల వనరులు, నైపుణ్య శిక్షణ, వారసత్వ కట్టడాల పరిరక్షణ, అడవుల సంరక్షణ ఇలా దేనికైనా సీఎస్ఆర్ నిధులు వినియోగించవచ్చని సీఎం తెలిపారు. ఇప్పటికే రహేజా గ్రూప్ రూ.50 కోట్లు, రాంకీ గ్రూప్ రూ.50 కోట్లు, యశోద ఫౌండేషన్ రూ.10 కోట్లు విద్యాభివృద్ధికి కేటాయించేందుకు ముందుకు వచ్చాయని.. వారికి సీఎం అభినందనలు తెలిపారు. కంపెనీల ప్రతినిధులు స్పందిస్తూ సీఎస్ఆర్ నిధుల విషయంలో ఇప్పటి వరకు ఇలా ఎవరూ తమను సంప్రదించలేదని తెలిపారు. ఈ విషయంలో చొరవ తీసుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అభినందనలు తెలిపారు. పాఠశాల విద్యా, ఆసుపత్రులు, వారసత్వ కట్టడాల పరిరక్షణకు వారు ఆసక్తి చూపారు.. సమావేశంలో రహేజా ఫౌండేషన్ నుంచి శ్రావణ్ కుమార్, రాంకీ ఫౌండేషన్ నుంచి దాక్షయణి ఆళ్ల, యశోద ఆసుపత్రి నుంచి డాక్టర్ గోరుకంటి సురేందర్ రావు, గోరుకంటి ఫల్గుణ్ రావు, మేఘా నుంచి సుధా రెడ్డి, అపోలో ఆసుపత్రి నుంచి అపర్ణా రెడ్డి, కామినేని భాస్కర్ రెడ్డి, ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్ నుంచి శేఖర్ రెడ్డి, పగిడిపాటి దేవయ్య, రుద్రమదేవి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి వెంకటేష్ ధోత్రే, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

## జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 8:** కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ భవితవ్యంపై ఉత్కంఠ కొనసాగుతోంది. ఈ కమిషన్ ఏర్పాటును సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టు బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై హైకోర్టు తీర్పును ఈ నెల 22కు వాయిదా వేసింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణల్లో అవకతవకలపై విచారణ నిమిత్తం ఏర్పాటు చేసిన జస్టిస్ ఘోష్ కమిషన్‌పై దాఖలైన పిటిషన్‌లపై ఇప్పటికే కోర్టు వాదనలు విన్నది. బుధవారం తీర్పు వెలువరించాల్సి ఉండగా.. తీర్పును వాయిదా వేసింది. జస్టిస్ పి.సి.ఘోష్ కమిషన్‌ను నియమిస్తూ ప్రభుత్వం 2024 మార్చి 14న జీవో 6ను జారీ చేసింది. దీన్ని సవాలు చేస్తూ భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్, ఐఏఎస్ మాజీ అధికారి ఎస్.కె.జోషిలు వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ జి.ఎం.మొహియుద్దీన్‌లతో కూడిన ధర్మాసనం సుదీర్ఘ విచారణ చేపట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం, నిర్వహణలో జరిగిన అవకతవకలపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చెల్లుబాటుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. అయితే, ఈ వ్యవహారంపై తీర్పును ధర్మాసనం ఈ నెల 22వ తేదీకి వాయిదా వేసింది. కాళేశ్వరం అవకతవకలపై విచారణ కోసం 2024 మార్చి 14వ తేదీన ప్రభుత్వం జీవో నంబర్ 6ను జారీ చేస్తూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. ఈ జీవోను సవాల్ చేస్తూ రాష్ట్రంలోని పలువురు కీలక నేతలు, అధికారులు హైకోర్టును ఆశ్రయించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ చేపట్టిన విచారణ ప్రక్రియలో నిబంధనల ఉల్లంఘనలు జరిగాయని పిటిషనర్లు పేర్కొన్నారు. తమపై అభియోగాలు మోపే ముందు, తమ వాదనలను కమిషన్ పరిగణనలోకి తీసుకోలేదని ఆరోపించారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా విచారణ సాగుతోందని వారు కోర్టుకు విన్నవించారు. ప్రజా ప్రయోజనాల దృష్ట్యా, కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన లోపాలను వెలికితీసేందుకే జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కమిషన్ తన నివేదికను అందుబాటులో ఉన్న రికార్డుల ఆధారంగానే సిద్ధం చేసిందని కోర్టుకు తెలిపింది. విచారణలో భాగంగా పిటిషనర్లందరికీ నోటీసులు ఇచ్చి, నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్తున్నామని, కాబట్టి ఈ పిటిషన్లను కొట్టివేయాలని ప్రభుత్వం కోరింది. చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని బెంచ్ ఇరుపక్షాల వాదనలను సుదీర్ఘంగా విన్న తర్వాత, నేడు వెలువరించాల్సిన తీర్పును ఈ నెల 22వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

## ఎక్కడ ఎన్నికలు జరిగినా తెలంగాణయే ఏటీఎం

**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 8:** దేశంలో ఎక్కడ ఎన్నికలు వచ్చినా సరే కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంగా మారిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఢిల్లీకి ఘోరమైన గులాంగిరి చేస్తోందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఫోన్ చేస్తే ఫోన్‌లో మాట్లాడేటప్పుడు కూడా రేవంత్‌రెడ్డి నిలబడే మాట్లాడుతున్నారని.. లేదంటే తన కుర్చీకి ఎక్కడ ఎసరు వస్తుందోనని భయపడుతున్నారని సెటైర్లు గుప్పించారు. బుధవారం తెలంగాణ జాగృతిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు గొంగళ్ల రంజిత్ కుమార్, ఆయన అనుచరులు చేరారు. కండువా కప్పి జాగృతిలోకి కవిత ఆహ్వానించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. రాసి పెట్టుకోండి.. తెలంగాణ భవిష్యత్, చరిత్రను మార్చే రోజు ఏప్రిల్ 25 అవుతోందని కవిత ఉద్ఘాటించారు. కొత్త నెత్తురు, కొత్త రాజకీయాలను ఈ గడ్డకు పరిచయం చేస్తానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం, పోరాడుతాం, పరిష్కరిస్తామని చెప్పుకొచ్చారు. పప్పన్నం తింటాం, ప్రజల మధ్యలో ఉంటామని.. వారితోనే కలిసి పనిచేస్తామని మాటిచ్చారు. సామాన్యులతో, సామాన్యుల కోసం, సామాన్యులే ఉండేలా రాజకీయం తెస్తామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికార పక్షం కాంగ్రెస్, ప్రతిపక్షం బీఆర్ఎస్ ప్రజల సమస్యలను ఎందుకు పట్టించుకోవటం లేదని ప్రశ్నించారు. ప్రజల సమస్యల గురించి ప్రశ్నించేదెవరు అంటే ప్రతినోట జాగృతియే అనే మాట వస్తోందని చెప్పారు. ప్రజల సమస్యల గురించి కాంగ్రెస్ హై కమాండ్‌ని పైసలు అడిగితే నో రాహుల్ జీ అని రేవంత్‌రెడ్డికి సమాధానం చెబుతున్నారని అన్నారు. కానీ కేరళ ఎన్నికల కోసం ఎంత ఖర్చయినా పెడుతున్నారని విమర్శించారు. అప్పర్ తుంగభద్రకు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇస్తే రేవంత్‌రెడ్డి ఎందుకు సైలెంట్‌గా ఉన్నారని ప్రశ్నించారు. జాతీయ హోదా కారణంగా తుంగభద్రకు నీళ్లు రాక నష్టపోయేది ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాయేనని.. కానీ ఈ విషయంలో రేవంత్‌రెడ్డి ఎందుకు మోదీ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం లేదని నిలదీశారు. అటు కాంగ్రెస్‌ను, ఇటు బీజేపీని మెయింటెయిన్ చేస్తూ ప్రజలను మాత్రం మోసం చేస్తున్నారని ఆగ్రహించారు. తెలంగాణ జాగృతి తరఫున వచ్చే పార్టీ.. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని భరోసా కల్పించారు. అంతర్జాతీయ స్థాయిలో నిపుణులతో సమావేశమై ప్రజల కోసం అద్భుతమైన అజెండా రూపొందిస్తున్నానని చెప్పుకొచ్చారు. కొత్త తరహా రాజకీయాలు, ప్రజల కోసం మంచి చేసే రాజకీయాలు ఎలా ఉంటాయో చూపిస్తామని కవిత పేర్కొన్నారు.

## మంత్రులపై బురదజల్లడమే బిఆర్ఎస్ పని...


**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 8:** నాదర్‌గుల్ భూముల విషయంలో భారత రాష్ట్ర సమితి నేత హరీశ్ రావు దుష్ప్రచారం చేస్తున్నారని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. సచివాలయంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సర్వే నంబర్ 613లోని భూములను 2014లో మూడు సంస్థలకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమే రిజిస్ట్రేషన్ చేసిందని తెలిపారు. భూముల మ్యుటేషన్ జరిగిన 2016లోనూ వారి ప్రభుత్వమే ఉందన్నారు. 2014, 2016లో జరిగిన రిజిస్ట్రేషన్లతో ఈ ప్రభుత్వానికి ఏం సంబంధమని ప్రశ్నించారు. హరీశ్ రావు చెబుతున్న భూముల్లో 2022లోనే నిర్మాణాలు ప్రారంభించారు. భూములు పొందిన వారు నాలా కన్వర్షన్ ఇవ్వట్లేదని 2022లోనే సుప్రీంకోర్టుకు వెళ్లారు. వాళ్లు కోర్టుకు వెళ్తే బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక.. అవి ప్రభుత్వ భూములు అని చెప్పి మేం కౌంటర్ వేశాం అని అన్నారు.. ఆనాడు వాటాల ఒప్పందం చేసుకుని భూములు కట్టబెట్టి ఇవాళ మా మీద నిందలు వేస్తున్నారు. నాదర్ గుల్ భూముల్లో వాటా రాకపోవడంతో హరీశ్ రావు ఇవాళ తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. ప్రొహిబిటెడ్ భూముల్లో ఈ ప్రభుత్వం ఎలాంటి మార్పులు చేయలేదు. హరీశ్ రావు చెబుతున్న కంపెనీల్లో నా కుటుంబ సభ్యులెవరూ లేరు. నా కుటుంబ సభ్యులు ఉన్నారని నిరూపించాలని సవాల్ చేస్తున్నా. వట్టి నాగులపల్లి భూముల్లోనూ హరీశ్ రావు పూర్తిగా దుష్ప్రచారం చేస్తున్నారు. కుటుంబ సభ్యుల వివాదాన్ని కూడా ఈ ప్రభుత్వానికి అంటగట్టారని మంత్రి పొంగులేటి తెలిపారు. ప్రభుత్వంపై అసత్యాలు ప్రచారం చేయడమే బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారంటూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణిలో అవకతవకలని ఉప ముఖ్యమంత్రిపై తప్పుడు ప్రచారం చేశారని అన్నారు. సన్న బియ్యం పట్ల ప్రజల్లో వచ్చిన ఆదరణ జీర్ణించుకోలేక పౌర సరఫరాలో అవినీతి అంటూ మంత్రి ఉత్తమ్ పై మరో పుకారు పుట్టించారని అన్నారు. లిక్కర్ బాటిల్స్ కి వేసే స్టిక్కర్ల విషయంలో, టెండర్ల విషయంలో అవకతవకలు అంటూ లిక్కర్ విషయంలో ఎక్సయిజ్ శాఖ మంత్రి జూపల్లి మీద కూడా అదే రకంగా నిందలు వేశారని మండిపడ్డారు. దేశంలో కొన్ని రాష్ట్రాల్లో చేపట్టే హ్యామ్ సిస్టంలో రోడ్ల నిర్మాణం చేపడితే... బీఆర్ఎస్ ఉనికికి ప్రమాదం వస్తుందని.. మంత్రి కోమటిరెడ్డిపై తప్పుడు ప్రచారం చేశారని.. క్రషర్లు అంటూ తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని పొంగులేటి అన్నారు. ఇలా ప్రతి మంత్రి మీద తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల మీద ఉన్న బురదను ప్రభుత్వం మీద చల్లితే..వారు శుభ్రంగా ఉంటామని భ్రమలలో బతుకుతూ అసత్యాలని నిజాలు ప్రచారం చేస్తున్నారని అన్నారు.

## ఐదు రాష్ట్రాల ఎన్నికల తరవాత ఫోకస్

### ప్రధాని మోడీ ఏం ఆలోచిస్తారో ఎవ్వరికీ తెలియదు

### నితిన్ నబీని అధ్యక్షుడిని చేస్తారని ఎవ్వరూ ఊహించలేదు

### మీడియాతో బిజెపి ఎంపి లక్ష్మణ్ సంచలన వ్యాఖ్యలు



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 8:** ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల తర్వాత తెలంగాణపై ఫోకస్ చేస్తామని బీజేపీ రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్ స్పష్టం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అనుకూలంగా ఉన్నా.. రేవంత్ వైపు గాలి వీచిందని తెలిపారు. బుధవారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎంపీ లక్ష్మణ్ విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ప్రధాని మోదీ ఏం ఆలోచిస్తారో రెండో వ్యక్తికి కూడా తెలియదన్నారు. బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితీన్ నబీన్‌ను ఎంపిక చేస్తారని ఎవ్వరూ ఊహించలేదని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ నిలబడడం అంతా ఈజీ కాదని చెప్పారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు ఎవ్వరూ సమాధానం చెప్పడం లేదన్నారు. అయితే కవిత ప్రస్తుతం ప్రస్తావిస్తున్న అంశాలు.. ఆమె బీఆర్ఎస్‌లో ఉన్నప్పుడే మాట్లాడి ఉంటే బాగుండేదని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుస్తుందని ఎవరూ ఊహించలేదన్నారు. తెలంగాణ ప్రజలు తెలివైన వారని పేర్కొన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 8 సీట్లు వచ్చినా.. 38 శాతం ఓట్లు ప్రజలు ఇచ్చారని ఎంపీ లక్ష్మణ్ వివరించారు. వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో బీజేపీదే పైచేయి అవుతుందని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. ఒక ఎన్నిక తీసుకుని ఎప్పుడూ అంచనా వేయడం తప్పు అని అభిప్రాయపడ్డారు. మహిళా బిల్లు, డీలిమిటేషన్ బిల్లు తరువాత.. మొత్తం వన్ సైడేనని అన్నారు. ఇప్పటికే మహిళా బిల్లును ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయనే విషయం ప్రజల్లోకి వెళ్లిందని తెలిపారు. బట్ట కాల్చి మీద వేస్తే.. ప్రజలు అంత అమాయకులు కాదన్నారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చునని చెప్పారు. తమిళనాడులో టీవీకే పార్టీ అధినేత విజయ్ సమావేశాలకు ప్రజలు భారీగా వస్తున్నారని.. కానీ ఆ పార్టీ జస్ట్ 5 లేదా 6 సీట్ల కంటే ఎక్కువ గెలవదన్నారు. తెలంగాణలో హెట్ స్పీచ్ బిల్లు తెచ్చి పకడ్బందీగా అమలు చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి గతంలో ప్రకటించారని ఎంపీ లక్ష్మణ్ గుర్తు చేశారు.

## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

కారిడార్‌గా దీన్ని నిర్మించనున్నారు. కేంద్ర, రాజస్థాన్ ప్రభుత్వం జాయింట్ వెంచర్‌గా రాజస్థాన్ మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ దీనిని చేపడుతుంది. ÷ాజస్థాన్‌లో హెచ్‌పీసీఎల్ రి÷నైర్ కోసం రూ.79,459 కోట్లను కేటాయిస్తూ కేంద్ర ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌లోని కమ్లే, క్రా దాది-కురుంగ్ కుమే జిల్లాల్లో రూ.26,069.50 కోట్లతో 1720 మెగావాట్ల ఎలక్ట్రిక్ ప్రాజెక్ట్ నిర్మాణానికి కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు 96 నెలల్లో పూర్తవుతుందని అంచనా వేశారు. కాగా, అరుణాచల్ ప్రదేశ్‌లోని అంజావ్ జిల్లాలో 1200 మెగావాట్ల కళాయి-2 హైడ్రో ప్రాజెక్టు నిర్మాణానికి రూ.14,105.83 కోట్లు కేటాయిస్తూ కేంద్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది.

## సిఎం రేవంత్‌తో ఘనా హైకమిషనర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ఘనా హైకమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా హైదరాబాద్ కు వచ్చిన క్వాసి ఒబిరి-డాన్ సిఎంను ఆయన నివాసంలో కలుసుకున్నారు. ఘనా, తెలంగాణ మధ్య సంబంధాలు కొనసాగాలని ఆకాంక్షించిన హైకమిషనర్. విద్య, శాస్త్ర సాంకేతిక రంగాలు, ఆరోగ్య, వాణిజ్య రంగాల్లో పరస్పర సహకారం ఉండాలని కోరిన హైకమిషనర్. ానుకూలంగా స్పందించిన సీఎం రేవంత ఆయనకు శాలువాతో సన్మానించారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టాటా ఏరో స్ట్రక్చర్ లిమిటెడ్ ఎండీ టిమ్ రైఫిల్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారతదేశంలో ఎఫ్-130ఏ సూపర్ హెర్క్యులస్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌ను ఏర్పాటు చేయనున్న లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ. అంతర్జాతీయ అవసరాల కోసం భారతదేశంలోని టిఎఎస్ఎల్ లో ఈ-16 వింగ్స్ ను ఉత్పత్తి చేసేందుకు లాక్‌హీడ్ మార్టిన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నది. తెలంగాణలో పెట్టుబడులకు ఆసక్తిగా ఉన్నట్లు ఈ సందర్భంగా టిమ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## యధాతథంగా కీలక వడ్డీరేట్లు

(మొదటి పేజీ తరువాయి)

జరిగిన సమీక్షలో కూడా వడ్డీ రేట్లలో ఆర్బీఐ ఎలాంటి మార్పులూ చేయలేదు. కాగా, అంతర్జాతీయ పరిస్థితులపై ఆర్బీఐ గవర్నర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు పలు సవాళ్లు ఎదురవుతున్నాయని, వృద్ధికి ఆటంకం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి వృద్ధి రేటు 6.9 శాతంగా నమోదు కావొచ్చని అంచనా వేశారు. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరల్లో పెరుగుదల ద్రవ్యోల్బణంపై ప్రభావం చూపించవచ్చని ఆర్బీఐ గవర్నర్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రిటైల్ ద్రవ్యోల్బణం 4.6 శాతంగా ఉండొచ్చన్నారు. అలాగే ఏప్రిల్ 3వ తేదీ నాటికి భారత ఫారెక్స్ నిల్వలు 696.1 బిలియన్ డాలర్లు అని పేర్కొన్నారు. మరోవైపు దేశీయ వినియోగం బలంగా ఉందని, పెట్టుబడులు పెరుగుతున్నాయని తెలిపారు.

## తెలంగాణలో మరో రెండు ఎయిర్‌పోర్టులు

(మొదటి పేజీ తరువాయి)

ఆదిలాబాద్‌లో రక్షణ శాఖకు చెందిన 360 ఎకరాల్లో నూతన ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ పేర్కొన్నారు. ఈ విమానాశ్రయాన్ని రక్షణ శాఖ నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు చెప్పారు. రక్షణ శాఖకు సంబంధించి శిక్షణ కోసం ఈ విమానాశ్రయాన్ని వినియోగించు కోవాలని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రతిపాదించినట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. అదే విమానాశ్రయంలో పౌర విమానయాన శాఖ టెర్మినల్ నిర్మాణం చేసుకునేందుకు రక్షణ మంత్రి అంగీకారం తెలిపారని ఆయన చెప్పారు. రక్షణ శాఖ అవసరాలతోపాటు సాధారణ విమాన సర్వీసులు కూడా నిర్వహించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు కేంద్రమంత్రి రామ్మోహన్ తెలిపారు. 17న అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన అనంతరం రక్షణ శాఖ తుది నిర్ణయం తీసుకోను న్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలోనే వరంగల్, ఆదిలాబాద్ విమానాశ్రయాల నిర్మాణం ప్రారం భం కానుందంటూ తీపి కబురు చెప్పారు. సుమారు 430 ఎకరాలుంటే ఎయిర్ బస్ రాకపోకలకు వీలుగా విమానాశ్రయం ఏర్పాటు చేసే అవకాశం ఉంటుందని చెప్పారు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు. ఇదే విషయంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. వరంగల్ విమానాశ్రయానికి సంబంధించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుందని చెప్పారు. ఆదిలాబాద్‌లో డిఫెన్స్ ఎయిర్ స్ట్రిప్ ఉందని.. ఆ స్థలంలో నూతన విమానాశ్రయం కట్టాలని చాలాకాలంగా డిమాండ్ ఉందని చెప్పుకొచ్చారు. ఈ విషయంపై కేంద్ర రక్షణ మంత్రి రాజ్ నాథ్, విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుతో కలిసి చర్చించినట్లు కిషన్ రెడ్డి తెలిపారు.

## కాళేశ్వరం మోటర్లను దెబ్బతీసే కుట్రలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రమాదం ఉందని హెచ్చరించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై నెపం నెట్టేందుకే ఉద్దేశపూర్వకంగా మోటార్లను పాడు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఇది ప్రభుత్వ పాలనాపరమైన నిర్లక్ష్యమా లేక కావాలనే చేస్తున్న కుట్రనా అని నిలదీశారు. భారీ మోటార్లు నిరంతరాయంగా నడిచేలా డిజైన్ చేసినవి, పదే పదే ఆపితే తీవ్ర నష్టం తప్పదని హరీశ్‌రావు హెచ్చరించారు. వేల కోట్ల ప్రజాధనంతో నిర్మించిన ప్రాజెక్టులను ఇలా నిర్లక్ష్యంగా వాడటం శోచనీయమని మండిపడ్డారు. చందలాపూర్ సహా ప్యాకేజీ 6, 8, 10, 11, 12 లలో మోటార్ల ఆపరేషన్ తీరు తీవ్ర అభ్యంతరకరమని తెలిపారు. తక్షణమే మోటార్లను పదే పదే ఆన్, ఆఫ్ చేసే అశాస్త్రీయ విధానాన్ని ప్రభుత్వం మానుకోవాలని సూచించారు. ఇంజనీరింగ్ నిబంధనల ప్రకారం, డిజైన్ కు అనుగుణంగా నిరంతరాయంగా పంపులు నడిపించాలని తెలిపారు. మీ రాజకీయాల కోసం తెలంగాణ రైతుల జీవనాడి అయిన ప్రాజెక్టులతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు.

## దంచికొడుతున్న ఎండలు

- 20 జిల్లాల్లో 41 డిగ్రీలకు పైగా..
- ఖమ్మం జిల్లాలో అత్యధికంగా 41.6
- హైదరాబాద్ వాతావరణ కేంద్రం



**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 8:** రాష్ట్ర వ్యాప్తంగా ఎండలు దంచికొడుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు భానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. దీంతో జనం బయటకు రావాలనే జంకుతున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఒక ప్రకటన విడుదల చేసింది. రెండు ఆవర్తన ద్రోణుల ప్రభావంతో వచ్చే వారంపాటు పొడి వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నది. బుధవారం రాష్ట్రంలోని 20 జిల్లాల్లో 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని తెలిపింది.

# యస్టీటి ఉపాధ్యాయుల నూతన మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 8:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఎస్టిటి ఉపాధ్యాయుల నూతన ఫోరం ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు పెనుగొండ ప్రవీణ్ కుమార్ తెలిపారు.యస్టీటి ఫోరం మరిపెడ మండల అధ్యక్షుడిగా గండి కరుణాకర్, ప్రధాన కార్యదర్శిగా మాలోత్ భరత్, కోశాధికారిగా తల్లాడ శ్యామ్,గౌరవ అధ్యక్షులు గా జి.వెంకన్న,జి.మంగిలాల్ ఉపాధ్యక్షులుగా యం.లింగయ్య,యం.చంద్రశేఖర్,కె.యాకయ్య,మహిళా కార్యదర్శులుగా యస్,రజిత, జి.శోభారాణి,సంయుక్త కార్యదర్శులుగా బి.విజయ్ కిరణ్,జె.వినోద్ కుమార్,జిల్లా కౌన్సిలర్ లుగా పి.యాదగిరి,డి.లింగయ్య, వి.సాంబశివరావు,పి.వీరన్న, సోషల్ మీడియా కన్వీనర్ గా వి.రాజశేఖర్ ఎన్నికైనట్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యస్టీటి ఉపాధ్యాయుల హక్కుల కోసం అవిశ్రాంతంగా పని చేయాలని అన్నారు.యస్టీటి లో పై వివక్ష రూపు మాపే వరకు కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు.రాబోయే ఉపాధ్యాయ శాసన మండలి ఎన్నికలలో యస్టీటి లకు ఓటు హక్కు కల్పించాలని అన్నారు.

# రుణాల పేరుతో మోసాలకు పాల్పడితే ఉక్కుపాదం

**- దళారుల వలలో పడి మోసపోవద్దు**

**- నమ్మకమైన సంస్థల ద్వారానే రుణాలు పొందాలని వెల్లడి**

**- ఆన్‌లైన్ లోన్ల పట్ల అప్రమత్తత అవసరం**

**- మల్కాజిగిరి ఏసీపీ యాస వెంకట్ రెడ్డి**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఏప్రిల్8:** తక్కువ వడ్డీకే రుణాలు ఇప్పిస్తామని,షూరిటీలు అవసరం లేదని నమ్మబలికి అమాయక ప్రజలను బురిడీ కొట్టిస్తున్న ముఠాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మల్కాజిగిరి ఏసీపీ యాస వెంకట్ రెడ్డి హెచ్చరించారు.లోన్ల పేరుతో సామాన్యుల వద్ద నగదు వసూలు చేసి ఆపై ముఖం చాటేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని ఆయన స్పష్టం చేశారు. **డబ్బులు తీసుకుని మోసం చేస్తే జైలుకే:** రుణాలు మంజూరు చేయిస్తామని చెప్పి ప్రాసెసింగ్ ఫీజులు, ఇతర ఖర్చుల పేరిట ముందుగానే డబ్బులు వసూలు చేసి బాధితులను వంచించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఏసీపీ తెలిపారు.ఎవరైనా ఇలాంటి మోసాలకు గురైతే వెనుకాడకుండా వెంటనే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి అని ఆయన తెలిపారు.బాధితులకు న్యాయం చేయడంలో పోలీసులు ముందుంటారు అని ఆయన భరోసా ఇచ్చారు. **ఆన్‌లైన్ లోన్ల పట్ల అప్రమత్తత అవసరం:**ప్రస్తుత రోజుల్లో ఆన్‌లైన్ లోన్ యాప్‌ల వేధింపులు, మోసాలు పెరిగిపోతున్నాయని ఏసీపీ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు తమ ఆర్థిక అవసరాల కోసం లోన్లు తీసుకునేటప్పుడు పాటించాల్సిన పలు జాగ్రత్తలను ఆయన సూచించారు: **గుర్తింపు పొందిన బ్యాంకులకే ప్రాధాన్యం:** ఆర్‌బీఐ అనుమతి ఉన్న బ్యాంకులు లేదా ఎన్‌బీఎఫ్‌సీ సంస్థల ద్వారానే రుణాలు తీసుకోవాలి. **ముందస్తు చెల్లింపులు వద్దు:** లోన్ మంజూరు కాకముందే కమీషన్లు లేదా ఇతర చార్జీల పేరుతో ఎవరికీ నగదు చెల్లించవద్దు. **యాప్స్‌తో జాగ్రత్త:** ప్లే స్టోర్‌లో లభించే ప్రతి లోన్ యాప్‌ను నమ్మవద్దు. అవి మీ వ్యక్తిగత సమాచారాన్ని తస్కరించే ప్రమాదం ఉంది. **ఆశ చూపితే అనుమానించండి:** అతి తక్కువ వడ్డీకి భారీ రుణాలు ఇస్తామంటూ వచ్చే ఆకర్షణీయమైన ప్రకటనలను చూసి మోసపోవద్దు. అప్పుల కోసం దళారులను ఆశ్రయించి ఆర్థికంగా, మానసిక ఇబ్బందుల పాలు కావద్దని, అనుమానం వస్తే వెంటనే పోలీసులను లేదా సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930ను సంప్రదించాలని ఏసీపీ వెంకట్ రెడ్డి కోరారు.



# నూతన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రం ఈనెల 11న ప్రారంభం

**కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు యాదవ్**



**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 8:**మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం బురహాన్ పురం శివారులో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ ఆధ్వర్యంలో మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఈ నెల 11వ తేదీన ప్రారంభించనున్నారు.డోర్నకల్ శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ ఆదేశాల మేరకు మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ద పోయిన ఐలమల్లు ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మార్కెట్ వైస్ చైర్మన్ ఐలమల్లు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర ప్రకారం క్వింటాల్‌కు రూ. 2400 చొప్పున రైతుల నుండి మొక్కజొన్నలను కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు.రైతులు దళారులను ఆశ్రయించకుండా నేరుగా కొనుగోలు కేంద్రానికి తమ పంటను తీసుకువచ్చి అమ్ముకోవాలని సూచించారు. మధ్యవర్తుల వల్ల నష్టపోకుండా ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.అలాగే కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. రైతుల పంటలకు న్యాయమైన ధర లభించేలా అన్ని చర్యలు తీసుకుంటామని అన్నారు.

# మరిపెడలో ఘనంగా భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలు

**ఇన్చార్జులు కారంపూరి వెంకటేశ్వర్లు ఎడెల్లి వెంకన్నల ఆధ్వర్యంలో...**

**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 8:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో యువదళపతి, ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ ననావత్ భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం ఆయన టీం సభ్యులు, అభిమానులు, శ్రేయోభిలాషులు మరియు స్థానిక ప్రజల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది ఈ వేడుకలకు మండల కోఆర్డినేటర్లు ఏడెల్లి వెంకన్న, కారంపూరి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై, భూపాల్ నాయక్ కి శు భాకాంక్షలు తెలియజేశారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన వాలంటీర్లు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని మరింత విజయవంతం చేశారు. కేక్ కట్టింగ్, శుభాకాంక్షల వెల్లువ, సన్మాన కార్యక్రమాలతో వేడుకలు ఉత్సాహంగా సాగాయి.ఈ కార్యక్రమం లో భాగంగా సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మరియు గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే గ్రామాల్లో వృద్ధులకు చేయూత కార్యక్రమాలు నిర్వహించి, వారికి అవసరమైన సహాయం అందించారు. ఈ సేవా



కార్యక్రమాలు ప్రజల హృదయాలను గెలుచుకుని కార్యక్రమానికి ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయి ఈ సందర్భంగా పలువురు నాయకులు మరియు ప్రజలు మాట్లాడుతూ, భూపాల్ నాయక్ ఎప్పుడూ ప్రజల కష్టసుఖాల్లో ముందుండే నాయకుడని, "అన్నంటే నేనున్నా" అనే భావంతో సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. ఆయన సేవాభావం, నాయకత్వ లక్షణాలు యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు.ప్రజల ఆపద్బాంధవుడిగా గుర్తింపు పొందిన భూపాల్ నాయక్ ఇలాగే ఎన్నో



పుట్టినరోజులను ఆనందంగా జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ముందుకు సాగాలని అవ్వలు, అయ్యలు మరియు పెద్దలు హృదయపూర్వకంగా ఆశీర్వదించారు మొత్తానికి, ఈ జన్మదిన వేడుకలు మరిపెడ మండలంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, నాయకుడిపై ప్రజల అభిమానాన్ని మరోసారి స్పష్టంగా చూపించాయి. ఈ కార్యక్రమంలో మరిపెడ ఇన్చార్జులు వెంకటేశ్వర్లు వెంకన్న వివిధ గ్రామాల కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా జననేత భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలు..

**మహిళ కూలీలతో కలిసి దంతాలపల్లి ఇంచార్జ్ మూడవ రవి ఆధ్వర్యంలో...**




**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 8:**డోర్నకల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో కొనసాగించాలనే సంకల్పంతో, నియోజకవర్గంలో అడుగుపెట్టిన జననేత యువ దళపతి ప్రముఖ పారిశ్రామికవేత్త కిసాన్ పరివార్ వ్యవస్థాపకులు నానావత్ భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలను దంతాలపల్లి మండల కోఆర్డినేటర్ మూడవత్ రవి నాయక్ ఆధ్వర్యంలో దంతాలపల్లి మండలంలోని తూర్పు తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ కూలీల సమక్షంలో నానవత్ భూపాల్ నాయక్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకోవడం జరిగింది.ఉపాధి హామీ కూలీలకు పండ్లను పంపిణీ చేశారు.కొద్ది కాలంలోనే ప్రజల మనసులను గెలుచుకున్న నాయకుడు భూపాల్ నాయక్ అని కొనియాడారు. అనంతరం దంతాలపల్లి ప్రభుత్వ వైద్య హాస్పిటల్లో గర్భిణీ స్త్రీలకు డాక్టర్ సమక్షంలో పండ్లను పంపిణీ చేయడం జరిగింది. హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. డాక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు తాజా పనులను పంపిణీ చేయడం సంతోషించదగ్గ విషయం అన్నారు. స్వచ్ఛంద సంస్థ వాళ్లు, ప్రముఖులు ప్రభుత్వ హాస్పిటల్ లో తమ జన్మదినాని జరుపుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు.ఇలాంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వ హాస్పిటల్లో జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు బానోత్ బాలాజీ నాయక్,బానోత్ యాకుబ్ నాయక్,ప్రవీణ్, ఉపాధి హామీ కూలీలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సిటీ మహిళా డిగ్రీ కళాశాలలో

# అన్యువల్ డే సెలబ్రేషన్స్

**అకాడమిక్ విద్యతోపాటు ఉపాధి కల్పించే కోర్సులలో శిక్షణ : కళాశాల డైరెక్టర్ రాజేందర్ రెడ్డి**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ లోని అంబేద్కర్ సర్కిల్ దగ్గర గల సిటీ మహిళా డిగ్రీ కళాశాలలో వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగానిర్వహించారు.అంబేద్కర్ భవన్లో నిర్వహించిన ఈ వేడుకలలో విద్యార్థులు అనేక సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ...అకాడమిక్ విద్యతోపాటు విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు తోడ్పడతాయని తెలిపారు. 2019వ సంవత్సరంలో కళాశాల స్థాపించినప్పటినుండి ప్రతి సంవత్సరం చివరి సంవత్సరం విద్యార్థులు మొదటి సంవత్సరం విద్యార్థులకు ఫ్రెషర్స్ పార్టీ తో పాటు ఫేర్వెల్ పార్టీ లాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.సిటీ మహిళా కళాశాలలో కేవలం అకాడమిక్స్ మాత్రమే కాకుండా మెహంది రంగోలి వంటి సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహిస్తూ పిల్లల్లోని ఆసక్తికి అనుగుణంగా పర్సనాలిటీ డెవలప్మెంట్ లాంటి కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నామన్నారు ఈ సంవత్సరం నుండి బ్యాంక్ తదితర పరీక్షలకు ప్రత్యేకంగా ప్రిపేర్ అవ్వడానికి








హైదరాబాద్ కు చెందిన కోచింగ్ సెంటర్ తో సంప్రదించడం జరిగిందని వచ్చే సంవత్సరం నుండి వాళ్ళ ఆధ్వర్యంలో కోచింగ్ ప్రారంభిస్తామని తెలిపారు.అంతేకాకుండా కళాశాలలో ప్రతి శని ఆదివారాలలో బ్యాంక్ కోచింగ్ మరియు జనరల్ స్టడీస్ కి సంబంధించిన కోచింగ్ లు నిర్వహిస్తున్నామన్నారు ఇది ట్రైసిటీస్ లోనే అరుదైన అవకాశం అని పేర్కొంటూ ఏ కాలేజీలో లేని అవకాశాన్ని సిటీ మహిళా కళాశాల కల్పిస్తుందని తెలిపారు.గ్లోబలైజేషన్ సందర్భంగా చాలా మార్పులు వస్తున్న క్రమంలో కేవలం అకాడమిక్స్ మాత్రమే చదివితే ఉద్యోగాలు వచ్చే అవకాశాలు లేవని ఇప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా టాస్క్ స్కిల్ అకాడమీ నాంది ఫౌండేషన్ నుంచి మహీంద్రా ప్రైడ్ తో ఎం ఓ యు చేసుకున్నామని దానిలో భాగంగా ఎవరైతే సాఫ్ట్వేర్ జాబులకి ఆసక్తి చూపిస్తారో వాళ్లకి అవకాశాలను కల్పిస్తామని తెలిపారు.అంతేకాకుండా వివిధ రకాల కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అవుతూ గవర్నమెంట్ ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా కల్పించే దిశగా కేవలం స్టేట్ గవర్నమెంట్ లో జాబ్ క్యాలెండర్ లేనందున సెంట్రల్ గవర్నమెంట్ జాబ్ క్యాలెండర్ మీద ఫోకస్ చేస్తున్నామని ఆ దిశగా విద్యార్థులను ఉద్యోగాలు పొందే విధంగా తయారు చేస్తున్నామని తెలిపారు ప్రతి సంవత్సరం 99 రకాల పరీక్షలు రాసే విధంగా అవకాశం కల్పిస్తూ ఆర్ఆర్బి ఎస్ఎస్సి ఎల్ఐసి వంటి కోచింగ్లలో 50 శాతం రాయితీ కల్పిస్తున్నామని తెలిపారు సిటీ మహిళా డిగ్రీ కళాశాల అనేది డిగ్రీ కోర్సులతో పాటు ఉపాధి అవకాశాలను కల్పించే విధంగా కోచింగ్ ఇస్తున్నామని డైరెక్టర్ రాజిరెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ రాజిరెడ్డి, ప్రిన్సిపల్ నరేష్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు

## మలిదశ ఉద్యమకారుడి ఆకస్మిక మరణం



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 8:** తెలంగాణ కోసం పోరాడిన మలిదశ ఉద్యమకారుడు రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన దాసి రెడ్డి శ్రవణ్ కుమార్ రెడ్డి మరణం ఉద్యమకారులకు తీరని లోటు తెలంగాణ ఉద్యమంలో జైలు జీవితాన్ని గడిపిన శ్రవణ్ కుమార్ రెడ్డి మరణం ఉద్యమకారులను కలచివేసింది పిట్టల్లా రాలిపోతున్న ఉద్యమకారులను ఈ ప్రభుత్వం ఆదుకొని న్యాయం చేయాలని ఉద్యమకారుల ఫోరం రామన్నపేట మండల జిల్లా రాష్ట్ర స్థాయి నాయకులు అతని మరణం రాష్ట్రంలోని ఉద్యమకారులకు తీరనిలోటని ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు నోముల శంకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు

## హెల్త్ క్యాంప్ కార్యక్రమంలో పాల్గొన్న గర్దాసు విక్రమ్



**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 8:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో వైద్య సిబ్బంది హెల్త్ వీక్ లో భాగంగా గర్భిణీ స్త్రీలకు లకు సురక్షిత మాతృత్వం గురించి వివరించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ గర్ధాస్ విక్రమ్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.జ్యోతి అరుంధతి, సునీత, ఆశ వర్కర్ లు బాలమణి, వరమ్మ, శ్యామల, వసంత, సీనియర్ నాయకులు మండడి విధ్యాసాగర్ రెడ్డి, మంటి లింగస్వామి, గోళ్లేపల్లి యాదయ్య, గర్ధాస్ వెంకటేష్, మంటి బిక్షం, మేకల నరేందర్,బట్టు రాము, కోలుకుల పల్లి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యమే ముఖ్యం: కందిమల్ల గోపాల్ రెడ్డి సర్పంచ్ నీర్నశీల





**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 8:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా నీర్నశీల గ్రామంలో వైద్యులు నిర్వహించిన బీపీ షుగర్ టీబీ వ్యాధిగ్రస్తులకు తగు పరీక్షలు నిర్వహించి ఉచిత మందు ల పంపిణీ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని తెలిపినారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ఆవుల శ్రీశైలం యాదవ్ వార్డు మెంబర్లు చిన్నపాక రమేష్ ముత్యాల కిషన్ పెరుమాండ్ల నవీన్ హెచ్ ఈ ఓ గోపాల్, డాక్టర్ వెంకట్, కవిత ఆశావర్కర్లు కృష్ణవేణి, ఉప్పలమ్మ, అంగన్వాడీ టీచర్లు నాగటి మంగమ్మ, చిప్పలపల్లి. సౌజన్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అలంకానిపేట గ్రామానికి చెందిన రాంపెల్లి వేణు గౌడ్ –కావ్య ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నెక్కొండ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, అలంకానిపేట గ్రామ సర్పంచ్ రాంపెల్లి నిరోష –శ్రవణ్,ఎడ్ల కిస్టయ్యా,చాగంటి తిరుమల్,అఖిల్, ఆకుల ఉప్పలయ్య,కోల నరేష్, ఎడ్ల సురేందర్,ఎడ్ల సందీప్, తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.



## సిరిపురం మాజీ ఉపసర్పంచ్ మృతదేహానికి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య




**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 8:** రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ దాసరి శ్రవణ్ కుమార్ రెడ్డి అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మృతుని ఇంటి వద్దకు వెళ్లి మృతదేవానికి పూలమాలలు వేసి నివాళు లర్పించడం జరిగింది అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి శ్రవణ్ కుమార్ రెడ్డి కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు సర్పంచులు అంబటి ఉపేంద్రమ్మ రవీందర్ రెడ్డి గర్ధాస్ విక్రమ్ పులిపలుపుల వీరస్వామి మాజీ ఎంపీటీసీలు పున్న వెంకటేశం ఎండి ఆమీర్ జిల్లా నాయకులు బద్దుల రమేష్ ఎస్.కె చాంద్ నాయకులు బత్తుల వెంకన్న కోనూరు ముత్తయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు బండ శ్రీనివాసరెడ్డి తాళ్ల క్రాంతి కుమార్ చొప్పరి నరసింహ బొడ్డుపల్లి రాజు జాల అమరేందర్ రెడ్డి ఆవుల శ్రీధర్ నల్ల సైదులు ఎండి ఆరిఫ్ లక్ష్మయ్య కృష్ణ యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది

## రామన్నపేట గ్రామపంచాయతీ కాంప్లెక్స్ దుకాణాల సీజ్




**తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 8:** స్థానిక పట్టణ కేంద్రంలో పాత బస్టాండ్ ఆవరణలో గల గ్రామపంచాయతీ కాంప్లెక్స్ మడిగలను బుధవారం గ్రామపంచాయతీ కార్యదర్శి మరియు సిబ్బంది సీజ్ చేశారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి సైదిరెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పాలకవర్గం ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని. గ్రామ అభివృద్ధి అనేది గ్రామంలో చెల్లించే పన్నుల పైన ఆధారపడి ఉంటుందని తెలిపారు.గత మూడు నాలుగు సంవత్సరాలుగా కాంప్లెక్స్ షాపులకు ఎలాంటి కిరాయిలు చెల్లించకుండా దుకాణదారులు కాలం వెలదీస్తున్నారని,ఇప్పటికీ మూడు,నాలుగు నెలల నుంచి మూడుసార్లు నోటీసులు కూడా ఇవ్వడం జరిగిందని అయినా కూడా దుకాణదారుల నుంచి ఎలాంటి స్పందన లేదని అందువల్లనే సీజ్ చేయాల్సి వచ్చిందని.ఇలా గ్రామపంచాయతీకి కిరాయిలు ఎగవేస్తూ ఉంటే గ్రామపంచాయతీ అభివృద్ధికి మరియు గ్రామ అభివృద్ధి పైన దీని ప్రభావం పడుతుందని తెలియజేశారు. రామన్నపేట ఏరియా ఆసుపత్రి ఆధీనంలో గల కాంప్లెక్స్ కు సంబంధించిన దుకాణదారులు కూడా చాలా కాలం నుంచి బకాయిలు పెండింగ్లో ఉన్నట్టుగా వినికిడి దీనికి సంబంధించి అధికారులు మరి ఏ నిర్ణయం తీసుకుంటారో అని ప్రజలు ఎదురుచూస్తున్నారు.మరియు గెస్ట్ హౌస్ కాంప్లెక్స్ కూడా ఇదే రకమైన నిర్ణయం ఉంటుందా లేదా అన్నది ఒక ఆలోచించదగ్గ విషయం. ఏదేమైనా పట్టణ అభివృద్ధికై పాలకవర్గం మరియు అధికారులు తీసుకునే నిర్ణయాన్ని ప్రజలు స్వాగతిస్తున్నారన్నది కొసమెరుపు.

## ఘనంగా దేవాన్ని రిక్యూర్ క్లినిక్ ప్రారంభోత్సవం





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ నక్కలగుట్టలో సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సిద్ధ సుమన్ ఆధ్వర్యంలో దేవాన్ని క్యూర్ క్లినిక్ ఘనంగా ప్రారంభించబడింది.ముఖ్యఅతిథిగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణువర్ధన్ రెడ్డి విచ్చేసి క్లినిక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ సుమన్ మాట్లాడుతూ మెడ నొప్పి భుజం నొప్పి మోచేయి నొప్పి నడుము నొప్పి అన్ని రకాల ఆర్థరైటిస్ పక్షవాతం మూతి వంకర సెరిబ్రల్ ఫ్యాల్సి సర్వైకల్ స్పాండిలోసిస్ సియాటికా నరం నొప్పి వంటి అన్ని రకాల చికిత్స అందుబాటులో ఉందన్నారు చిన్నపిల్లలకు డిజబుల్డ్ చైల్డ్ ఎవరైతే ఉంటారో వారికి సంబంధించిన కొత్త కొత్త పరికరాలతో స్పెషలైజెడ్ ఎక్విప్మెంట్స్ తో చికిత్స అందించబడుతుందని తెలిపారు చిన్నపిల్లల నుండి మొదలుకొని పెద్ద వయసు వారికి ఎలాంటి ఏజ్ లిమిట్ లేకుండా హనుమకొండ వరంగల్ కాజీపేట ట్రైసిటీస్లో అన్ని రకాల ఫిజియోథెరపీ ట్రీట్మెంట్స్ లేటెస్ట్ ఎక్విప్మెంట్స్ తో అందుబాటులో ఉందని తెలిపారు అత్యాధునికమైన కాంబో తెరపి కూడా నిర్వహిస్తామని తెలిపారు చిన్నపిల్లలకి స్టాండింగ్ టేబుల్ వాకర్ అండ్ ట్రేడ్మిల్ ఉపయోగిస్తూ ట్రీట్మెంట్ అందిస్తామన్నారు సస్పెన్షన్ తెరపి తో సహా మా దగ్గర అన్ని సేవలు అందుబాటులో ఉంటాయని హోం సర్వీసెస్ కూడా అందుబాటులో ఉందని తెలిపారు. ఉదయం 11 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు క్లినిక్ లో సేవలు అందుబాటులో ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు.

## జయహో ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేదలకు హెల్మెట్లు, మంచినీటి మట్టికుండల పంపిణీ

- జయహో ఫౌండర్ అక్కెనపల్లి సతీష్ కుమార్




**తొలి అక్షరం /పర్వతగిరి ఏప్రిల్ 8:** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని చింత నెక్కొండ గ్రామం విజ్ఞాన భారతి విద్యాలయం హెల్పింగ్ క్లబ్ విద్యార్థులు , జయహో ఫౌండేషన్ సంయుక్తంగా గ్రామంలోని నిరుపేదలకు, హెల్మెట్లు మరియు మంచినీటి మట్టి కుండలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జయహో ఫౌండేషన్ వ్యవస్థాపకులు మరియు విజ్ఞాన భారతి విద్యాలయం పాఠశాల కరస్పాండెంట్ అక్కినపెల్లి సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్యం నుండే సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రతినెలా సేవా కార్యక్రమాలకై విరాళాలు అందిస్తున్న చిన్నారులను, ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రజిత, సరిత, పాషా, అశోక్, సురేష్, స్వాతి, సుమలత, రాజేశ్వరి, మహేశ్వరి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మొక్కజొన్నకు మద్దతు ధర 2400 ఇవ్వాలి బోనస్ 330 రూపాయలు చెల్లించాలి

- ఎమ్మార్వోకి వినతి పత్రం అందించిన సిపిఎం నాయకులు గుండగాని మధుసూదన్




**తొలి అక్షరం/మరిపెడ ఏప్రిల్ 8:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల తహసిల్దారు కి సిపిఐ(ఎం) ప్రతినిధి బృందం, పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది, రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4.50 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయడం జరిగిందని సిపిఐ (ఎం) మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ వివరించారు, అదేవిధంగా ప్రభుత్వ యంత్రాంగం మండలానికి ఒక్క(1) మొక్కజొన్న కొనుగోలు కేంద్రం మాత్రమే పెట్టాలనా ఆలోచనలో ఉన్నది, ఆ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకొని, కనీసం రెండు గ్రామాలకి ఒక్క కొనుగోలు కేంద్రాన్ని అయినా ఏర్పాటు చేయాలని, డిమాండ్ చేశారు ఈ మొక్కజొన్నలు ప్రతి గింజ కూడా కొనాలని, ప్రభుత్వ సంస్థ అయిన మార్క్ ఫెడ్,హాఖ,వంటి సంస్థలతో ద్వారానే కొనాలని, ప్రభుత్వం ఎకరాకి 24 క్వింటాల్ మాత్రమే కొంటామని చెబుతుంది, అలా కాకుండా కనీసం ఎకరాకి 40 క్వింటాలు కొనాలని డిమాండ్ చేశారు, కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా, అధికార యంత్రాంగం ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని వచ్చిన రైతులకు, వాటర్,టెంట్, తార్ పాలు ( పట్టాలు) ఏర్పాటు చేయాలని వివరించారు ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్ మండల ఆర్గనైజర్ బాణాల రాజన్న, రైతు సంఘం మండల నాయకులు నల్లబోలు లక్ష్మారెడ్డి, సీఐటీయూ నాయకులు తాటికొండ అనంత చారి తదితరులు పాల్గొన్నారు

## పేరుకే స్వచ్ఛ ఏన్కూర్


- గ్రామంలో నిర్లక్ష్యంగా మారిన డంపింగ్ యార్డ్ ప్రజల ఆందోళన





**తొలి అక్షరం/ఏన్కూర్ ఏప్రిల్ 8:** ఏన్కూర్ గ్రామ పరిధిలో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్ ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురై చెత్త కుప్పలుగా మారింది. చెత్తను సక్రమంగా నిర్వహించకపోవడంతో ప్రదేశం అంతా ప్లాస్టిక్, గృహ వ్యర్థాలు, వైద్య వ్యర్థాలతో నిండిపోయి ఉంది. డంపింగ్ యార్డ్ కోసం నిర్మించిన షెడ్ మరియు కాంక్రీట్ వేదిక ఉన్నప్పటికీ, చెత్తను వేరు చేసి పారవేయకుండా డంపింగ్ యార్డ్ కి వెళ్లే దారిలో ఎక్కడ పడితే అక్కడ పడేస్తున్నారు. దీంతో దుర్వాసన వ్యాపిస్తూ, దోమలు, ఈగలు అధికంగా పెరుగుతున్నాయి. స్థానిక ప్రజలు ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. ఈ సమస్యపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. డంపింగ్ యార్డ్‌ను శుభ్రపరిచి, చెత్త నిర్వహణకు సరైన విధానాలు అమలు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అధికారులు వెంటనే స్పందించి, పరిశుభ్రత చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఘనంగా శ్రవణ్ కుమార్ – మిని శ్రీల వివాహ వేడుక: నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ ప్రముఖులు



**తొలి అక్షరం/కొడకండ్ల ఏప్రిల్ 8:** జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ధర్మారం బిక్షపతి కోమలత దంపతుల కుమారుడు శ్రవణ్ కుమార్, మిని శ్రీ ల వివాహ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ శుభకార్యానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు రాష్ట్ర, జిల్లా స్థాయి సీనియర్ నాయకులు మరియు ప్రజాప్రతినిధులు భారీ సంఖ్యలో హాజరై సందడి చేశారు.ఈ వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమరుగొమ్ముల వెంగళరావు గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటు కొడకండ్ల మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు గిరగాని క్రాంతి కుమార్ గౌడ్, గునిగంటి వెంకన్న (మొండ్రాయి), భూక్య యాకూబ్ (కడగుట్ట తండ) పాల్గొన్నారు.అలాగే ఉప సర్పంచులు కప్పల రంగయ్య, భూక్య వీర్య నాయక్, కొడకండ్ల మండల మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వనం మోహన్, దేశగాని నాగరాజు, ఐతరాజు, మరియు మండల నాయకులు మసరం మనోహర్, గుండెబోయిన ఉప్పలయ్య తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.పెళ్లి వేడుకకు విచ్చేసిన నాయకులు బంధుమిత్రులు నూతన దంపతులకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని వివాహ వేడుకను విజయవంతం చేశారు.

## మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికైన రవీందర్ రెడ్డికి ఘన సన్మానం



**తొలి అక్షరం/పెద్దవంగర ఏప్రిల్ 8:** మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యుడిగా నూతనంగా నియమితులైన డాక్టర్ సంకెపెల్లి రవీందర్ రెడ్డిని బుధవారం మండల కేంద్రంలో అవుతాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి, పూలమాలలతో అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అవుతాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన రవి, ఉప సర్పంచ్ గద్దల పరమేశ్వర్ మాట్లాడుతూ.. రవీందర్ రెడ్డి పార్టీకి అందిస్తున్న సేవలను గుర్తించి అధిష్టానం ఈ పదవిని అప్పగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో పెద్దవంగర మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, కార్యకర్తలందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీ అభివృద్ధికి ఆయన కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోబొమ్మరబోయిన రవి (అవుతాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు). గద్దల పరమేశ్వర్ (గ్రామ ఉపసర్పంచ్),సలీడెండి వీరేష్ (సీనియర్ నాయకులు),గద్దల యాకస్వామి (మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు)గదరాజు రోహిత్ మరియు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే,మేయర్..

**వడ్డేపల్లిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నాం..**


**పదేళ్లలో పడకేసిన పనులకు శ్రీకారం చుట్టాం..**

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని వడ్డేపల్లి ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించినట్లు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యుడు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు.పదేళ్లుగా నిర్లక్ష్యానికి గురైన వడ్డేపల్లి ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకువస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.బుధవారం 60వ డివిజన్ పరిధిలోని వడ్డేపల్లిలో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,బల్దియా మేయర్ గుండు సుధారాణి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,గత పదేళ్లలో వడ్డేపల్లి అభివృద్ధి కోసం ఎలాంటి కృషి జరగలేదని,ప్రజా పాలనలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఈ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి



పెట్టామని తెలిపారు.దవాఖాన,స్మశాన వాటిక,అంతర్గత రహదారులు,సైడ్ డ్రైనేజీలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధిని దశలవారీగా చేపట్టామని పేర్కొన్నారు.అభివృద్ధి కార్యక్రమాలలో రాజకీయ పక్షపాతం ఉండదని,అన్ని డివిజన్‌లలో సమానంగా నిధులు కేటాయిస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. బి జే పి, బి ఆర్ ఎస్ పార్టీలు ప్రాతినిధ్యం వహిస్తున్న వార్డులపైనా ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పనులు కొనసాగిస్తున్నామని తెలిపారు.గతంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు ఉన్నప్పటికీ అభివృద్ధికి సరైన సహకారం అందలేదని విమర్శించారు.అయితే ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పడిన రెండు సంవత్సరాలలోనే ప్రతి డివిజన్‌కు సమపాళ్లలో నిధులు కేటాయించి,అభివృద్ధి పనులను వేగవంతం చేశామని తెలిపారు.పూర్తి గ్రామీణ వాతావరణం కలిగిన వడ్డేపల్లి, శాయంపేట,సోమిడి ప్రాంతాలను నగరంలోని ప్రధాన కాలనీలకు దీటుగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు కొనసాగిస్తామని ,ప్రతి కుటుంబానికి మౌలిక సదుపాయాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు,అధికారులు,కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ సప్పిడి ప్రియాంక -నరేష్ గ్రామ వార్డుల పర్యటన



**తొలిఅక్షరం/చెన్నారావుపేట ఏప్రిల్ 8:** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్థానిక లింగగిరి గ్రామం లో రాజీవ్ నగర్ కాలనీ లోని 2,3 వ వార్డు లను పర్యటించిన గ్రామ ఉప సర్పంచ్ ప్రియాంక నరేష్. స్థానిక సమస్యల పై వార్డులోని కుటుంబాలను అడిగి వివరాలను తెలుసుకున్నారు.ఈ పర్యటనలో భాగంగా తన దృష్టికి వచ్చిన నీటి సమస్య,విధి దీపాల సమస్య,పారిశుద్ధ సమస్య , కొత్త పెన్షన్ ల పై గ్రామ సర్పంచ్ మెడబోయిన రజిత కుమార్ తో వార్డు సభ్యులు తో కలిసి సమస్యల పరిష్కారం కి కృషిచేస్తానని అలాగే ప్రతి రెండు నెలలకు ఒకసారి ఇలాగే పర్యటించి సమస్య ల పరిష్కారానికి కృషి చేస్తానని మాట ఇవ్వడం జరిగినది. ఓట్లకోసం తప్ప ప్రజల సమస్యల కోసం ఈ విధంగా అడగడానికి వచ్చిన వారు లేరని ఈ విధంగా ముందుకెళ్లి గ్రామ సమస్య లను పరిష్కరించాలని స్థానిక ప్రజలు ఉపసర్పంచ్ ని ప్రశంసించారు



## నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమానికి హాజరై రిబ్బన్ కట్ చేసిన టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 8:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పత్తిపాక తండా వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోడ శ్రీకాంత్ -అనిత నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం ప్రవేశ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా హాజరై రిబ్బన్ కట్ చేసి లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియచేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ గ్రామ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్ లావుద్యా తిరుమల్ ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు చల్లా శ్రీపాల్ రెడ్డి నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి చల్లా పాపిరెడ్డి పత్తిపాక సర్పంచ్ లావుద్యా సమ్మ నెక్కొండ తండా సర్పంచ్ భూక్యా రవికుమార్ లావుద్యా రమేష్ తిరుమల్ పిట్టకాల బోడ్ తండా సర్పంచ్ బాధవత్ సూర్య మత్తడి తండా వీరన్న(చిన్న )నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.

## పసుపు ఉడుకబెట్టే యంత్రం, పాలిష్ చేసే యంత్రాలను ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 8:** వరంగల్ జిల్లా నెక్కొండ వ్యవసాయమార్కెట్ లో నెక్కొండ, చెన్నారావుపేట కీ అక్షయ రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య వారికి తెలంగాణ ప్రజాప్రభుత్వం ద్వారా 90శాతం సబ్సిడీ తొ పసుపు ఉడకపెట్టే యంత్రం ప్రారంభించిన, నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి,వారి వెంట టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ నర్సంపేట మార్కెట్ చైర్మన్లు రావుల హరీష్ రెడ్డి,పాలయి శ్రీనివాస్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్ రావు, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్స్ ఆవుల శ్రీనివాస్,లావుద్య తిరుమల్,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ,చల్లా శ్రీపాల్ రెడ్డి,పాపిరెడ్డి,మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరాబోయిన రమేష్,కొత్తపల్లి రత్నం,మహ్మద్ ఖలీల్, డి,కొమురయ్య మాజీ సోసైటీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి,మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్,సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి , మిషిన్ అడిషనల్ డి ఆర్ డి ఓ రేణుకా దేవి మేడం గారు, డిపిఎం ఫామ్ వరలక్ష్మి మేడం , ఏపిఎంలు రాపాక కిరణ్ కుమార్, తిలక్ కుమార్, రాజీర్, సీసీ మంజుల, సీఈవో విజేందర్, చైర్మన్ సృజన, చేన్నరావుపేట మండల సమాఖ్య అధ్యక్ష కార్యదర్శులు వెంకటలక్ష్మి, కవిత, నెక్కొండ మండల సమాఖ్య కార్యదర్శి మంజుల, కమిటీ సభ్యులు, డైరెక్టర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలకు ఆరోగ్య సంరక్షణ అంశాలపై అవగాహన కల్పించాలి:వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సురక్షిత మాతృత్వ దినోత్సవం - పాల్గొన్న వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మహిళల ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన అంశాలపై సమగ్ర అవగాహన కల్పించడం అత్యంత అవసరమని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహించిన సురక్షిత మాతృత్వ దినోత్సవ కార్యక్రమానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య,వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళలకు సంబంధించి వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైద్య సేవలు,వివిధ ఆరోగ్య పరీక్షలు,కార్యక్రమాల గురించి డాక్టర్ అప్పయ్య,ప్రోగ్రాం అధికారి డాక్టర్ రుబీనా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ గర్భధారణకు ముందే మహిళల్లో ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల వినియోగంపై అవగాహన పెంపొందించడం కీలకమని పేర్కొన్నారు.ఇటీవల కాలంలో వైకల్యాలు,ఆటిజం వంటి సమస్యలు పెరుగుతున్న నేపథ్యంలో,గర్భధారణ ప్రణాళిక దశలోనే సరైన పోషకాహారం,వైద్య సలహాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ అంశంపై వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.రక్తహీనత (అనీమియా), సికిల్ సెల్ వంటి వ్యాధులపై ప్రజల్లో చైతన్యం పెంచాల్సిన అవసరం ఉందన్నారు.వరంగల్ ప్రాంతంలో హిమోగ్లోబిన్ లోపం కేసులు తక్కువగా ఉన్నప్పటికీ,నిర్లక్ష్యం చేయకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.గర్భిణీ స్త్రీలు అవసరమైన అన్ని వైద్య పరీక్షలు,ముఖ్యంగా గర్భస్థ శిశువులో లోపాలను గుర్తించే టి ఐ ఎఫ్ ఎఫ్ ఎ స్కానింగ్‌ను నిర్దిష్ట సమయంలో తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు.గర్భిణీల శారీరక ఆరోగ్యంతో పాటు ప్రసవానంతర దశలో మానసిక



ఆరోగ్యంపైనా ప్రత్యేక శ్రద్ధ అవసరమని చెప్పారు.శిశువుల తల్లులకు మానసిక ఆరోగ్యం,పోషణపై అవగాహన కల్పించడం ద్వారా కుటుంబ ఆరోగ్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు.సిజేరియన్ ప్రసవాల సంఖ్యను తగ్గించి,సాధారణ ప్రసవాలను ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకోవాలని వైద్య అధికారులను ఆదేశించారు.అలాగే కుటుంబ నియంత్రణపై విస్తృత అవగాహన కల్పించడం ద్వారా తల్లి-శిశు ఆరోగ్యం మెరుగుపరచవచ్చని తెలిపారు.మహిళల ఆరోగ్య పరిరక్షణలో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేయాలని,వైద్య ఆరోగ్య సిబ్బంది మరింత బాధ్యతతో పని చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు. ఈ సమావేశంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ కార్యక్రమంలో భాగంగా సురక్షిత మాతృ దినోత్సవాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు.సృష్టిలో మాతృత్వం అనేది మహిళలకు దేవుడిచ్చిన గొప్ప వరం అని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని అన్నారు.తల్లి బిడ్డలు క్షేమంగా ఉంటేనే ఆరోగ్యవంతమైన సమాజం ఉంటుందని ఆలోచనతో ఆరోగ్యవంతమైన తెలంగాణ కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.గతంలో ఉమ్మడి కుటుంబ వ్యవస్థ ఉన్నప్పుడు సురక్షిత మాతృత్వం కోసం పెద్దలు ప్రత్యేక శ్రద్ధ తీసుకునే వారని పేర్కొన్నారు.మాతా శిశు సంరక్షణకు సంబంధించిన కార్యక్రమాలపై అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్య వైద్యం అనేవి ప్రపంచంలోనే ఎంతో విలువైనవని అన్నారు. 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని అన్నారు. సమస్యల పరిష్కారానికి కార్యక్రమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించిన అంశాలతో పాటు మరెన్నో కార్యక్రమాలను తీసుకున్నారని తెలిపారు.99 రోజుల కార్యాచరణ కార్యక్రమాలలో పాల్గొంటూ వస్తున్నామని పేర్కొన్నారు.200 కోట్ల రూపాయలను ఇంటిగ్రేటెడ్ స్కూల్ లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిధులు ఇచ్చినప్పుడు వాటి గురించి పూర్తి వివరాలు తెలుసుకున్నామని అన్నారు.పేద కుటుంబాలకు చెందిన వారికి ఆరోగ్యంపై అవగాహన కల్పించాలన్నారు.వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి ప్రత్యామ్నాయంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి విషయమై ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష చేస్తున్నామని పేర్కొన్నారు.సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అవసరమైన అన్ని వసతులు కల్పించి త్వరగా ప్రారంభించనున్నట్లు తెలిపారు.ప్రజలకు ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సూచనల మేరకు 99 రోజుల కార్యచరణ లో భాగంగా సురక్షిత మాతృత్వ దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేకంగా కార్యశాలననిర్వహించినట్లు తెలిపారు. శిశు,మహిళల ఆరోగ్యానికి సంబంధించి ఆరు అంశాలతో కార్యాశాల నిర్వహించగా పాల్గొన్న కార్పొరేటర్లు, సర్పంచులు,ఆశా కార్యకర్తలు,ఏఎన్ఎంలు,మహిళ అధికారులు,ఐసిడిఎస్ సూపర్వైజర్లువైద్యులతో ఆయా అంశాలపై చర్చించినట్లు పేర్కొన్నారు.సమావేశంలో చర్చించిన అంశాలపై వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కార్యచరణ రూపొందించనున్నట్లు తెలిపారు.సమావేశంలో సురక్షిత మాతృత్వానికి సంబంధించిన అంశాలపై రూపొందించిన పోస్టర్లను ఎంపీ కడియం కావ్య,మేయర్ సుధారాణి,ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య, తదితరులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్,మహిళా కార్పొరేటర్ లు ఏనుగుల మానస రాంప్రసాద్,ఐఎంఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ మన్మోహన్ రాజు,గైనకాలజిస్టుల అసోసియేషన్ అధ్యక్షురాలు డాక్టర్ సంధ్యారాణి,పూర్వ అధ్యక్షురాలు డాక్టర్ శ్రీలక్ష్మి,హనుమకొండలోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి,గైనకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మీరెడ్డి,వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ మదన్ మోహన్ రావు డాక్టర్ ప్రదీప్ రెడ్డి డాక్టర్ రుబీనా,డాక్టర్ హిమబిందువడాక్టర్ ప్రభుదాస్తదితరులతో పాటు మహిళా సర్పంచ్ లు,మహిళా ఎస్ ఐ లు,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు,ఇతర మహిళా అధికారులు,అశోక్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## ప్రమాదవశాత్తు అమీన్ పేటలో

# గడ్డి వాము దగ్ధం

### - బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీపీ అజయ్ కుమార్



తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 8: వరంగల్ జిల్లాలోని నెక్కొండ మండలం అమీన్‌పేట్ గ్రామంలో గడ్డి వాము దగ్ధం ఘటన కలకలం రేపింది. గ్రామానికి చెందిన చిలుపూరి వెంకన్న వారసత్వంగా ఉన్న భూమిలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల ప్రకారం, అమినాబాద్ శివారు సర్వే నెంబర్ 2473లో ఉన్న 18 గుంటల భూమిలో 16 గుంటలను ప్రభుత్వ పాఠశాలకు చిలుపూరి ప్రమీల కల్పి ఇచ్చారు. మిగిలిన 2 గుంటల భూమిపై కొందరు వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి గడ్డి వామును దగ్ధం చేసినట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.కొందరు ఇది మా రోడ్డు స్థలం అంటూ వారు గొడవకు దిగినట్లు తెలిపారు.ఘటనపై స్పందించిన తెలంగాణ పంచాయతీ రాజ్ మాజీ ట్రైబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్,మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, బాధిత కుటుంబాన్ని పరామర్శించి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. పాఠశాల పరిసర ప్రాంత ప్రజలతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.ఈ ఘటన ప్రమాదవశాత్తూ జరిగిందా లేదా పాత కక్షలతో ఉద్దేశపూర్వకంగా గడ్డి వామును కాల్చేశారా, అన్నది పోలీసులు విచారణ జరిపి నిజాలు వెలికితీయాలని అజయ్ కుమార్ కోరారు.వారి వెంట ఉపసర్పంచ్ చిలుపూరి దయాకర్, సి హెచ్ అభి, తిప్పని సుభాష్ పాల్గొన్నారు.

# రామన్నపేట నియోజకవర్గం ఏర్పాటు చేయాలి

### పోతరాజు శంకరయ్య నియోజకవర్గ సాధన సమితి గౌరవ అధ్యక్షులు



తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 8:రామన్నపేట సాధన సమితి గౌరవ అధ్యక్షులు పోతరాజు శంకరయ్య పత్రిక సమావేశంలో మాట్లాడుతూ రామన్నపేట నియోజకవర్గం 1952 నుంచి 2009వరకు ఒక వెలుగు వెలిగిన ప్రాంతమని 2009 తర్వాత రామన్నపేట నియోజకవర్గాన్ని ఒక్కొక్క మండలాన్ని ఒక్కొక్క నియోజకవర్గంలో కలిపి రామన్నపేట ను నకిరేకల్ నియోజకవర్గంలో కలిపినారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నియోజకవర్గాల పునర్విభజన అన్న జరగనున్న నేపథ్యంలో రామన్నపేట నియోజకవర్గం ఏర్పాటు అంశాన్ని ముందుకు తీసుకు రావడం అందులో రామన్నపేట పాత నియోజకవర్గానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడం చాలా గొప్ప విషయమని. రామన్నపేట నియోజకవర్గం తిరిగి ఏర్పాటు చేయాలని సాధన సమితి గౌరవ అధ్యక్షులు పోతరాజు శంకరయ్య పత్రిక సమావేశంలో మాట్లాడుతూ రామన్నపేట నియోజకవర్గశీ కావడానికి అన్ని రకాల వసతులు ఉన్నాయని తెలిపినారు. ప్రధానమైనవివైద్య పరంగా రామనపేటలో ఏరియా హాస్పిటల్ ఉన్నది . ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నది. జిల్లా కోర్టు ఉన్నది. రైల్వే స్టేషన్ ఉన్నది. సొంత భవనాలు కలిగి ఉన్న తాసిల్దార్ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయం సబ్ రిజిస్టర్ కార్యాలయం ఫైర్ స్టేషన్ కార్యాలయం సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం ఎక్సైజ్ కార్యాలయం లేబర్ కార్యాలయం వివిధ రకాల ఏఈడీఈ ల కార్యాలయాలు టీటీడీ కల్యాణ మండపంఎస్సీ బీసీ హాస్టల్స్ బాలికల గురుకుల పాఠశాల పెద్ద మార్కెట్ యార్డు చెక్పోస్ట్ పాయింట్ టెలిఫోన్ భవనం హెడ్ పోస్ట్ ఆఫీస్ భవనంనియోజకవర్గం ఏర్పాటు కొరకు అన్ని రకాల సౌకర్యాలతో కూడిన వనరులు ఈ ప్రాంతంలో ప్రజలకు అందుబాటులో ఉన్నాయని ప్రతి ఆఫీసు రోడ్డు వెంబడి ఉండడం వలన ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి అందువలన రామన్నపేట నియోజకవర్గం ఏర్పాటు చేయాలని తెలిపినారు. 1952 నుంచి 2009 వరకు ఈ ప్రాంతాన్ని పరిపాలించిన మంత్రులు ఎమ్మెల్యేలు అభివృద్ధి చేయడంలో వారి భాగస్వామ్యం గొప్పది అని. మాజీ మంత్రి ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి సహకారంతో సైన్స్ డిగ్రీ కళాశాల ఫైర్ స్టేషన్ టిటిడి కళ్యాణ మండపం తీసుకువచ్చారని. మూడుసార్లు ఈ ప్రాంత ఎమ్మెల్యేగా గుర్రం యాదగిరి రెడ్డి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి లో భాగస్వామ్యం ఉండడం చాలా గొప్ప విషయమని. 2009 తర్వాత రామన్నపేట అభివృద్ధిలో మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రస్తుత శాసనసభ్యులు వేముల వీరేశం రామన్నపేటను అభివృద్ధి చేయడంలో వారి భాగస్వామ్యం ఉన్నదని తెలిపినారు. రానున్న రోజుల్లో మండలంలో ఉన్న అన్ని పార్టీల అధ్యక్షులతో మేధావుల సహకారంతో సకల జనుల సహకారంతో రామన్నపేట నియోజకవర్గం ఏర్పాటు చేయాలని కోరుతూ గల్లి నుంచి ఢిల్లీ వరకు పార్టీ పెద్దలను కేంద్ర రాష్ట్ర మంత్రులను కలిసి రామన్నపేట యొక్క చరిత్రను వివరిస్తూ రామన్నపేట పాత నియోజకవర్గాన్ని ఏర్పాటు చేయాలని కోరుతామని తెలిపినారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 8: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం దీక్షకుంట్ల గ్రామం దేవుని తండా వాస్తవ్యులు బానోతు నీలా-కపూర్ నాయక్ ల కుమార్తె పల్లవి-వెంకటేష్ నాయక్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి , ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీరాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్,బిఆర్ఎస్ పార్టీ నెక్కొండ మండల అధ్యక్షుడు సంగని సూరన్న, మాజీ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్,సీతారాం పురం సర్పంచ్ కట్కూరి నరేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు ఓంకార్ మరియు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజమౌనీ అకాల మృతి కుటుంబానికి తీరని లోటు

### అన్నలా అండగా ఉంటామని భరోసా ఇచ్చిన శ్రీధర్ వర్మ



తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 08: షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని నెహ్రూ నగర్ కాలనీకి చెందిన రాజమౌని శంకర్ ముదిరాజ్ అకాల మరణం నేపథ్యంలో వారి కుటుంబానికి తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి అండగా నిలిచింది. సమితి అధికార ప్రతినిధి శ్రీధర్ వర్మ ముదిరాజ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సాయం తో పాటు నిత్యావసర సరుకులు అందజేశారు.ఈ సందర్భంగా శ్రీధర్ వర్మ మాట్లాడుతూ... కష్టకాలంలో కుటుంబానికి అన్నగా, తమ్ముడిగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అవసరమైతే టీఎంపీఎస్ నాయకుడు నీలం మదన్న ముదిరాజ్ దృష్టికి విషయం తీసుకెళ్లి మరింత సహాయం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ముదిరాజ్ సంఘం నాయకులు సుంకర బోయిన మహేష్, కాశ బోయిన శేఖర్ తదితరులు కూడా బాధిత కుటుంబానికి చేయూతనందిస్తామని పేర్కొన్నారు.కష్టకాలంలో నిరుపేదలకు అండగా నిలవడం సమితి లక్ష్యమని నాయకులు తెలిపారు.కాలనీ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో సహాయం అందించిన శ్రీధర్ వర్మను అభినందించారు.ఈ కార్యక్రమంలో సమితి మున్సిపల్ టౌన్ కార్యదర్శి చల్లా భరత్ ముదిరాజ్, అంజయ్య ముదిరాజ్, రాజమణి గోపాల్ ముదిరాజ్, గండేడి మహేందర్ ముదిరాజ్, సంపంగి రమేష్, చల్లా ఎల్లేష్ ముదిరాజ్, న్యాయవాది ఒలికి ఆంజనేయులు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండ రైల్వే స్టేషన్ ప్రక్కల ఉన్న రోడ్ల విస్తరణకై రైల్వే డివిజన్ ఇంజనీర్ ను కలిసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి.



తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 8:వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గంలోని నెక్కొండ రైల్వే స్టేషన్ పక్కన ఉన్న రోడ్లను విస్తరించాలని, దక్షిణ మధ్య రైల్వే కాజీపేట్ జోన్ నార్త్ సౌత్ డివిజనల్ ఇంజనీర్ అంజిరెడ్డిని కలిసి చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా నెక్కొండ రైల్వే స్టేషన్ కు ఇరువైపులా ఇరుకైన రోడ్లు ఉండడం వల్ల ప్రజలకు బస్సులకు రవాణా ఇబ్బందితో పాటు ప్రమాదాలు జరుగుతున్నాయని కావున డివిజన్ స్థాయిలో ఇట్టి పనులకు ఆమోదం తెలపాలని,తద్వారా రైల్వే జనరల్ మేనేజర్ తో సాంక్షన్ ఇప్పించి రోడ్ల విస్తరణకు కృషి చేస్తామని నర్సంపేట శాసన సభ సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు.

# అభివృద్ధిలో ముందుకు సాగుతున్న 13వ వార్డు

### కౌన్సెలర్ రిజ్వానా బేగం ముబారక్ అలీ ఖాన్ అధ్వర్యంలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు

### కాలనీ అభివృద్ధియే తమ లక్ష్యం

### ఎమ్మెల్యే సహకారంతో మున్సిపాలిటీ లోనే 13 వ వార్డును నెంబర్ వన్‌గా చేయాలనే సంకల్పం తో ముందుకు

### కౌన్సెలర్ రిజ్వానా బేగం ముబారక్ అలీ ఖాన్





తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 08: షాద్ నగర్ మున్సిపాలిటీ 13 వ వార్డు అభివృద్ధి లో ముందుకు సాగుతు కొత్త రూపు దిద్దుకుంటుంది. కౌన్సెలర్ రిజ్వానా బేగం ముబారక్ అలీ ఖాన్ అధ్వర్యంలో కాలనీలో గల సమస్యలు తీర్చుతూ ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా కాలనీలో నూతనంగా 5 విద్యుత్ స్తంబాలు వేయడం జరిగింది. రాత్రి వేళలో వెలుతురు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్న సందర్భంగా విషయం తెలిసి కౌన్సెలర్ రిజ్వానా బేగం ముబారక్ అలీ ఖాన్ చొరవతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారం తో విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేసి కాలనీలో కొత్త వెలుగులు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సెలర్ రిజ్వానా బేగం ముబారక్ అలీ ఖాన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా కౌన్సెలర్ రిజ్వానా బేగం ముబారక్ అలీ ఖాన్ మాట్లాడుతూ కాలనీలో వెలుతురు లేక రాత్రి పూట ఇబ్బందులు ఏర్పడ్డయని, రాత్రి వేళల్లో పాములు, వేరే ఇతర క్రిమికీటకాల వల్ల చిన్న పిల్లలకు, పెద్దలకు ఇబ్బందులు ఏర్పడుతాయని కాలనీవాసులు తమ వద్ద సమస్యలు తీసుకురావడం జరిగిందని దానికి స్పందించి వెంటనే ఎమ్మెల్యే గారి సహకారం తో ప్రస్తుతం 5 నూతన విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఇంకా మునుముందు కూడా కాలనీలో అవసరమైన చోట విద్యుత్ స్తంబాలు ఏర్పాటు చేస్తామని ప్రజల బాగోగులే తమకు ముఖ్యమని కాలనీనీ అభివృద్ధి చేయడమే తమ లక్ష్యం అని షాద్ నగర్ మున్సిపాలిటీ లోనే 13 వ వార్డు ను నెంబర్ వన్ గా చేయడమే ఇప్పుడు తమ ముందు ఉన్న లక్ష్యం అని దానికి ఎమ్మెల్యే గారి సహకారం తో కాలనీ నీ అన్ని రకాలుగా అభివృద్ధి చేసి తిరుతామని తెలిపారు.ఈ కార్యక్రమం లో కాలనీ పెద్దలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## బాధాతప్త హృదయాలతో ఆనంద -ఉత్సాహాల మధ్య వీడ్కోలు సమావేశం

### • క్రాంతి హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర్

తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 8:వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని క్రాంతి హై స్కూల్ చంద్రుగొండ లో 10వ, తరగతి వీడ్కోలు సమావేశాన్ని బాధాతప్త హృదయాలతో ఆనంద-ఉత్సాహాల మధ్య కొనసాగింది. ఈ సందర్భంగా పదవ తరగతి, తొమ్మిదో తరగతి విద్యార్థి విద్యార్థులను ఉద్దేశించి పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాముల నాగేశ్వర్ మాట్లాడుతూ రంగుల ప్రపంచంలోకి అడుగు పెడుతున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు, సమాజం యొక్క పొగడలను సోషల్ మీడియా ప్రభావాన్ని గుర్తుచేస్తూ తల్లిదండ్రులకి, గురువులకి పాఠశాలకి మంచి,పేరు ప్రతిష్టలు తీసుకొచ్చే విధంగా సమాజంలో మంచి నడవడికలతోటి ముందుకు కొనసాగాలని, తొలిమెట్టు ఎక్కుతూ పాఠశాలను పదవ తరగతి వీడి వెళుతున్న విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి ఓదారుస్తూ, చుట్టూ సమాజం పట్ల మెలుకువగా ఉండాలని తమ విలువైన సందేశాన్ని అందించడం జరిగింది . అదేవిధంగా పాఠశాల యాజమాన్యం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు 9,10 తరగతుల విద్యార్థిని, విద్యార్థుల కు ఈ వీడ్కోలు సమావేశంలో వారి యొక్క మనోభావాలను పంచుకుంటూ, వీడ్కోలు సమావేశాన్ని దిగ్విజయంగా నిర్వహించడం జరిగింది.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు

తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 08: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో చదువుతున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి నాలుగు రకాలైన ప్రోగ్రామ్లను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ హైదరాబాద్ రూపొందించింది. ఈ ప్రోగ్రాములకు సంబంధించిన వివరములను ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ పాలాది శ్రీనివాసులు తెలియజేశారు. రిటైలర్స్ అసోసియేషన్స్ స్కిల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వారి సహకారంతో రూపొందించబడిన ప్రోగ్రాంలో పరిశ్రమ ఆధారిత అప్రెంటిషిప్, రిటైల్ రంగ ప్రాక్టికల్ నైపుణ్యాలు, ప్రత్యక్ష వర్క్ ప్లేస్ లర్నింగ్ కల్పించబడును మరియు చేరిన నెల నుండే నెలకు 12,500 నుండి 24 వేల వరకు స్టైఫండ్ ఇవ్వబడును.స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్స్టిట్యూట్ వారి చేత సంయుక్తంగా నిర్వహించబడే ప్రోగ్రాంలో పరిశ్రమలకు అవసరమయ్యే నైపుణ్య శిక్షణ ఇప్పించబడి, ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. శిక్షణ కాలంలో ఉచిత భోజనము మరియు హాస్టల్ సౌకర్యము కల్పించబడును.నిపుణ ఫెలోషిప్ పథకం ద్వారా విద్యార్థులకు ఉద్యోగం నైపుణ్యాలు మరియు వ్యాపార నాయకత్వ సాధికారత కల్పిస్తారు. కొత్త వ్యాపారాలకు మార్గదర్శకత్వం సూచిస్తారు. ఇంగ్లీష్ భాషా ప్రావిణ్యాన్ని పెంపొందిస్తారు. తెలంగాణ పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందిస్తారు. తక్కువ ఆదాయం కలిగిన వర్గాలకు ఉచిత శిక్షణ ఇస్తారు. నిపుణులైన శిక్షకుల చేత మెంటర్ షిప్ మరియు వర్క్ షాప్ ను ఏర్పాటు చేస్తారు.టి సి ఎస్ అయాన్ జాబ్ అచీవర్ బిజినెస్ ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రాం ద్వారా ఉద్యోగానికి కావలసిన శిక్షణ, ఇంటర్న్ షిప్ మరియు ఉద్యోగ అవకాశాలు కల్పించడం, పరిశ్రమల చేత గుర్తింపు పొందిన సర్టిఫికెట్ను అందించడం జరుగుతుంది. ఈ సందర్భం పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కమల, డా.బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ పాలాది శ్రీనివాసులు ఇతర అధ్యాపకులు ఈ ప్రోగ్రాంలకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు.ఆసక్తి కలిగిన విద్యార్థులు 1800 599 0101 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయడం ద్వారా వివరములు తెలుసుకోవచ్చును. www.braou.co.in వెబ్సైట్ ద్వారా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.



# వెల్‌జర్లలో బంతి పూలు... రోడ్డుపై పరబోత

- ఎవ్వరూ కొనడం లేదని రైతన్నల ఆవేదన
- ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వేడుకోలు



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 08:** పండించిన పంటకు సరైన ధర రాకపోతే రైతు కష్టం విలువ లేకుండా పోతుంది.ప్రస్తుతం అదే పరిస్థితి ఫరూఖ్‌నగర్ మండలం వెల్ జర్ల గ్రామంలో కనిపిస్తోంది.ఎర్రటి మట్టిలో ఎంతో శ్రమతో సాగు చేసిన బంతి పూలుడ ఇప్పుడు రోడ్డుపై పరబోసే పరిస్థితి ఏర్పడింది.పండుగల సీజన్ కాకపోవడం, మార్కెట్‌లో డిమాండ్ తగ్గిపోవడం వల్ల బంతి పూలకు ధరలు పూర్తిగా పడిపోయాయి.కోతకు సిద్ధమైన పూలను బుధవారం ఉదయం హైదరాబాద్ మార్కెట్‌కు తీసుకెళ్లినా కొనుగోలుదారులు కనిపించకపోవడంతో రైతులు తీవ్ర నిరాశకు గురయ్యారు. కేవలం 5 రూపాయలకు కేజీ కూడా తీసుకోవడం లేదని తమ గోడును వేలబోసుకుంటున్నారు.చివరకు రవాణా ఖర్చులు కూడా తిరిగి రాకపోవడంతో, వెల్ జర్ల శివారులోని రహదారి పక్కన పూలను రోడ్లపై పారబోసి వెళ్లిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. పండించడానికి పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదు.రోజంతా కష్టపడి సాగు చేసిన పంట ఇలా వృథా కావడం చాలా బాధగా ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మధ్యవర్తుల ఆధిపత్యం, సరైన మార్కెటింగ్ సౌకర్యాల లేమి కూడా ఈ సమస్యను మరింత తీవ్రము చేస్తున్నాయి.స్థానికంగా కోల్డ్ స్టోరేజ్, నేరుగా మార్కెట్‌కు కలుపుకునే వ్యవస్థలు ఉంటే రైతులకు కొంత ఉపశమనం కలిగే అవకాశం ఉందని రైతులు సూచిస్తున్నాయి.ప్రభుత్వం తక్షణమే స్పందించి కనీస మద్దతు ధర ప్రకటించి రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

# వైభవంగా ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం

**సర్పంచుల సంఘం కొత్తూరు మండల అధ్యక్షులు పెంజర్ల సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో గృహప్రవేశం**

**హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పీటీసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి**



**తొలి అక్షరం/కొత్తూరు, ఏప్రిల్ 08:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద నిర్మించిన ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమం కొత్తూరు మండలం పెంజర్ల లో అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచి ఎర్రోళ్ల జగన్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా మాజీ జెడ్పీటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు గ్రామంలో పండుగ వాతావరణం లో లబ్ధిదారులు తమ కొత్త ఇళ్లలో ఆనందోత్సాహాల మధ్య గృహప్రవేశం చేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్యాంసుందర్ రెడ్డి పేద ప్రజలకు సొంత ఇల్లు కల్పించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు ప్రతి కుటుంబానికి ఒక సురక్షిత నివాసం ఉండాలని ప్రభుత్వం సంకల్పంతో ముందుకు సాగుతోందని తెలిపారు ఇల్లు అనేది కేవలం గోడలు కాదు అది కుటుంబ భద్రతకు గౌరవానికి ప్రతీక అని ఆయన అన్నారు ఇలాంటి సంక్షేమ పథకాలు సమాజంలోని బలహీన వర్గాల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కూడా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొస్తున్నాయని పేర్కొన్నారు గ్రామాభివృద్ధి పేదల సంక్షేమం దిశగా మరిన్ని కార్యక్రమాలు అమలు చేయాలని వారు ఆకాంక్షించారు.లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఇన్నాళ్లు అద్దె ఇళ్లలో లేదా అసౌకర్యాల మధ్య జీవించిన తమకు ఇప్పుడు సొంత ఇల్లు కలగడం ఒక కల నిజమైనట్లుగా ఉందన్నారు ప్రభుత్వ సహకారంతో తమ కుటుంబానికి భద్రత స్థిరత్వం లభించిందని తెలిపారు ఈ సందర్భంగా వారు ప్రభుత్వానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మామిడి శ్యాంసుందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు యువత స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని లబ్ధిదారులకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శాంతన్ రెడ్డి,కార్యదర్శి,గౌస్,వార్డు సభ్యులు, మంద మాధవి, కావలి రమాదేవి, డి.శారద,ఆర్ రాములు, అర్బాస్, గ్రామస్తులు కుమ్మరి రమేష్, సిద్దార్థ రెడ్డి, కుమ్మరి పోచయ్య, ఎం రాజేందర్ రెడ్డి, కుమ్మరి పోచయ్య,ఎం ప్రవీణ్ రెడ్డి, మంద కుమార్,ఎలుక శ్రీకాంత్ రెడ్డి,డీ బుచ్చయ్య,ఇల్లు యజమానులు,కమ్మరి కృష్ణ పుష్పలత,తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి పేదవాడికి నీడ - షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

- తిమ్మాపూర్‌లో ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే







**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 08:** ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఇవ్వడమే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు.కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్థానిక కౌన్సిలర్ లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందని అన్నారు.నిరుపేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించే విధంగా ప్రభుత్వం అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నదని వారు చెప్పారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్,కౌన్సిలర్స్ కోస్గి శ్రీనివాస్,మాధవి గోపాల్ గౌడ్, మాజీ సర్పంచ్ ఏనుగు జనార్ధన్ రెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్,నాయకులు శివ కుమార్ గౌడ్, పాశం కృష్ణ, చింత సాయి తేజేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

# అట్టడుగు వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం: షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ఏం.బి.సి కులాల అభివృద్ధి కార్పొరేషన్ పై సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్**





**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 08:** నేడు తెలంగాణ అసెంబ్లీ లో ఏం.బి.సి కులాల అభివృద్ధి కార్పొరేషన్ అమలు చేస్తున్న పథకాల పైన షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ సంస్థల ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.తెలంగాణ నాయి బ్రాహ్మణ కార్పొరేషన్,రజక ఫెడరేషన్ కార్పొరేషన్ లు అమలుచేస్తున్న పథకాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా 36,526 మంది నాయి బ్రాహ్మణుల మాత్రమే ఉచిత విద్యుత్తు లబ్ధిదారులు ఉండటం పట్ల విస్మయం వ్యక్తం చేశారు.ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్న కానీ సంక్షేమ పథకాలు లబ్దిదారులకు అందడం లేదని అన్నారు.అదేవిధంగా వెనుకబడిన తరగతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. కావున ప్రభుత్వం కేటాయిస్తున్న బడ్జెట్ ను వినియోగించుకొని ప్రజలకు చేరేటట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంలో ఉన్న ఉన్నత అధికారులపై ఉందని తెలిపారు. అందుకు అనుగుణంగా వివిధ పథకాలను ఎలాంటి అవరోధాలు లేకుండా అమలు చేసే బాధ్యత తీసుకోవాలని కోరారు. అందుబాటులో ఉన్న బడ్జెట్ ల్యాప్స్ కావటం జరగకూడదని అన్నారు. అతి త్వరలో బీసీ సంక్షేమ శాఖ అధికారులతో బీసీ ఏ ఉప కులాలతో నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించి వారి ఆర్థిక స్థితిగతులపై నివేదిక తీసుకొని ఆ ఉప కులాలకు ప్రజలకు మేలు జరిగే విధంగా ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు తోట లక్ష్మీకాంత రావు,పట్లోల సంజీవ రెడ్డి,బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ మాయాదేవి,బీసీ సంక్షేమ శాఖ చీఫ్ ఎక్జిక్యూటివ్ ఆఫీసర్ అలోక్ కుమార్, బీసీ ఫైనాన్స్ కమిషన్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లయ్య భట్టు,నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇందిరా, అసెంబ్లీ డిప్యూటీ సెక్రెటరీ రఘుమ రెడ్డి, ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ మాధవి, తదితరులు పాల్గొన్నారు.

# యువజన అభివృద్ధి కోసం యూత్ ఆఫీసర్ రాంబాబు ఎంతో కృషి చేశారు..

- జిల్లా యువజన అధికారి రాంబాబు ఆత్మీయ వీడ్కోలు సందర్భంగా మేయర్ కోలగని శ్రీనివాస్.




**తొలి అక్షరం/కరీంనగర్,ఏప్రిల్08:** కరీంనగర్ జిల్లాలో యువజన అభివృద్ధి , సంక్షేమం కోసం యువజన అధికారి రాంబాబు ఎంతో కృషి చేశారని , అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేసి, యువతలో అవగాహన,నాయకత్వ లక్షణాలను పెంపొం దించడంలో ఆయన ముఖ్య పాత్ర పోషించడంతోనే జిల్లాలో యువజన కార్యక్రమాలు మరింత పురోగతి సాధించాయని కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. బుధవారం రోజున కరీంనగర్ లోని మై భారత్ కేంద్ర లో జిల్లా యువజన అధికారి రాంబాబు బదిలీ పై వెళ్తున్న సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని పై వ్యాఖ్యలు చేశారు. యువజన అధికారి రాంబాబు జిల్లాలో చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని, వారి సేవలకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మేయర్ శ్రీనివాస్ చెప్పారు.. రాంబాబు బదిలీ పై బాధ ఉన్నప్పటికీ ,కొత్త స్థానంలో వచ్చేవారు కూడా అదే విధంగా సేవలందించి మరింత విజయాలు కరీంనగర్ యువజన విభాగానికి తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. జాయింట్ కలెక్టర్, ఆర్డీఓ మాట్లాడుతూ సేవాభావంతో,కృషి తో యువతను ముందుకు నడిపించాలనితెలిపారు.ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ ప్రోగ్రాం అధికారి బి రవీందర్, కార్పొరేటర్ చంద్ర, కార్పొరేటర్ గాజా రమ శివరాం, యువజన సంఘాల రాష్ట్ర నాయకులు ఉప్పరపల్లి శ్రీనివాస్, ముతునూరి హరీష్,తొర్తి శ్రీనివాస్,స్వామి,విష్ణు వర్ధన్,తాదూరిశివకృష్ణ, అశోక్,లక్ష్మీపతి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

**పంట మార్పిడిపై రైతులు దృష్టి పెట్టండి**

**రెగ్యులర్ మార్కెట్ కోసం కృషి**

**ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం**

**ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి**

**మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్**



**తొలి అక్షరం/కల్లూరు, ఏప్రిల్ 8:** రైతుల పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుందని ఏఎంసీ భాగం చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ద్వారా కల్లూరు వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో విశాల సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ఏర్పాటు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రమును ఏఎంసి చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి, కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, తాసిల్దార్ బ్రహ్మేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి రూప ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రూప మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు నాణ్యమైన ధాన్యమును తెచ్చి మద్దతు ధర ఏ గ్రేడ్ 2389, కామన్ గ్రేడ్ 2369 రూపాయలు పొందాలని అన్నారు. మండలంలో 90 శాతం దొడ్డు రకం ధాన్యం పండించడం జరిగిందని దిగుబడి కూడా ఆశాజనకంగా ఉందని అన్నారు. రైతులు పండించిన పంటలకు మంచి దిగుబడులు రావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్ చౌదరి, మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చెల్లింపుల్లో మధ్య వర్తుల ప్రమేయం లేకుండా ఆన్లైన్ విధానం తీసుకుని వచ్చి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. కనీస మద్దతు ధరలకు రైతులు నుండి ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆన్లైన్ ద్వారా డబ్బులు నేరుగా బ్యాంకు ఖాతాల్లోకి దాన్యం డబ్బులు జమ చేసే విధంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడటమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర రైతులకు ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఒక వరి పంట మాత్రమే కాకుండా ప్రతి రైతు పంట మార్పిడి విధానంలో అవగాహన కలిగి ఉండాలని కోరారు. వరితో పాటు మామిడి, పామ్ ఆయిల్ పంటలు ప్రత్యాన్మాయ పంటలపై దృష్టి సారించాలని అన్నారు. ప్రతి గ్రామము నుండి రెగ్యులర్ మార్కెట్ కోసం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లి అది సాధించుకోవాలని అప్పుడు ఎక్కువ ఉపాధి దొరుకుతుందని రెగ్యులర్ మార్కెట్ రావడం వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, ఎక్కువ మందికి ఉపాధి కలుగుతుందని అన్నారు. కల్లూరు ఏఎంసీ కి 5 కోట్ల 44 లక్షలు టార్గెట్ ఇవ్వడం జరిగిందని సెస్ రూపంలో 6 కోట్ల 20 లక్షలు టార్గెట్ పూర్తి చేసామని జిల్లాలోని కల్లూరు ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. మన మండలంలో ఎక్కువగా వరి విస్తారంగా పంటలు పండి దిగుమతి ఎక్కువ అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ బ్రహ్మేశ్వరరావు, మండల వ్యవసాయ అధికారి రూప, మూడు సొసైటీల స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్, కల్లూరు సిఈఓ వేలాద్రి, చెన్నూరు సీఈవో వెంకటేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వరి, కౌన్సిలర్లు ఉబ్బన రాంబాబు, భూక్య రాంబాయి, దాసరి సుధారాణి, శీలం కృష్ణారెడ్డి, యాస శ్రీకాంత్, యువజన నాయకుడు దరావత రవికుమార్, ఏఈఓ లు, అధికారులు, దేవరపల్లి శ్రీనివాసరావు,నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# పవన్ శిఖరంలా కనిపించారు

## కర్మయోగిని చూశాను: దర్శకుడు బాబీ

సినిమా రంగంలో రారాజుగా వెలిగినా, నేడు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నా.. పవన్ కల్యాణ్ వ్యక్తిత్వంలో ఎలాంటి మార్పు రాలేదని ప్రముఖ దర్శకుడు బాబీ కితాబునిచ్చారు.

ఎక్స్ వేదికగా బాబీ స్పందిస్తూ... "ఆయన్ని కలవడానికి వెళుతున్నప్పుడు నాలో చిన్న ఉద్వేగం... గతంలో ఆయనతో పనిచేసిన టైములో అప్పుడే రాజకీయాల్లోకి అడుగుపెట్టిన వ్యక్తి. కానీ ఇప్పుడు... ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్. నేను వెళ్ళేసరికి చిరునవ్వులు చిందిస్తున్న ఒక ఋషిలా కనిపించారు... రాజకీయాల్లో తమ ఆస్తుల్ని పెంచుకున్న వ్యక్తుల గురించి విన్నాం, చూశాం... కానీ అన్ని సౌకర్యాలని వదులుకొని నమ్మిన సిద్ధాంతం కోసం బతుకుతున్న ఆయన నాకు ఒక శిఖరంలా కనిపించారు.

అక్కడ ఉన్నంత సేపు ఆయన నాపై చూపించిన ప్రేమకు ఫిదా అయిపోయాను. చివరగా ఒక్క మాట చెబుతున్నాను... జ్ఞానం కోసం రాజభోగాలు వదిలేసి అడవులు పట్టిన బుద్ధుడిని మనం చరిత్రలో చదువుకున్నాం. జనం కోసం తన సుఖాలన్నీ వదులుకొని నిరంతరం శ్రమిస్తున్న కర్మయోగిని ఇవాళ చూశాను" అని ప్రశంసించారు.





# నా జీవితంలో ఒక బ్రేకప్ ఉంది

## : కృతి శెట్టి


'ఉప్పెన' బ్యూటీ కృతి శెట్టి, 'లవ్ టుడే' ఫేమ్ ప్రదీప్ రంగనాథన్ జంటగా నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' (ఎల్.ఐ.కె) సినిమా విడుదలకు సిద్ధమైంది. విఘ్నేశ్ శివన్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా జరిగిన ప్రమోషన్లలో ఈ ఇద్దరు సెలబ్రిటీలు తమ బ్రేకప్స్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా మారాయి.

కృతి శెట్టి మాట్లాడుతూ... తనకు గతంలో ఒకసారి బ్రేకప్ జరిగిందని వెల్లడించింది. ఈ విషయం తన తల్లికి కూడా తెలుసని, ప్రస్తుతం మాత్రం తాను సింగిల్‌గా ఉన్నానని స్పష్టం చేసింది. అలాగే సోషల్ మీడియాలో తనపై నెగిటివిటీ ప్రచారం చేసే వారిని ఏమాత్రం ఆలోచించకుండా వెంటనే బ్లాక్ చేస్తానని ఆమె క్లారిటీ ఇచ్చింది.


ప్రదీప్ రంగనాథన్ మాట్లాడుతూ... తన లైఫ్ లో ఒకటి కాదు, చాలా బ్రేకప్స్ జరిగాయని నవ్వుతూ చెప్పాడు. అవతలి వాళ్లే తనను బ్లాక్ చేశారని నిజాయతీగా ఒప్పుకున్నాడు. కాలేజీ రోజుల్లో అమ్మాయిల మెసేజ్‌లకు తాను చాట్ జీపీటీ కంటే వేగంగా రిప్లై ఇచ్చేవాడినని, అంతలా కష్టపడినా చివరకు సింగిల్‌గానే మిగిలిపోయానని సరదాగా వ్యాఖ్యానించాడు.

# 'రాకా'గా అల్లు అర్జున్..

## ఫస్ట్ లుక్‌తో ఫ్యాన్స్‌కు బర్త్ డే ట్రీట్




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులకు అదిరిపోయే కానుక లభించింది. ఆయన, ప్రముఖ దర్శకుడు అట్లీ కాంబినేషన్‌లో రాబోతున్న భారీ చిత్రానికి 'రాకా' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ మేరకు విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఇప్పటివరకు ఉన్న ఊహాగానాలకు తెరదించుతూ, చిత్ర యూనిట్ అధికారికంగా ఈ ప్రకటన చేసింది. ఈ పోస్టర్‌లో అల్లు అర్జున్ గతంలో ఎన్నడూ కనపడని అనూహ్యమైన రూపంలో దర్శనమిచ్చారు. గుండుతో, ఒంటిపై ప్రత్యేకమైన గుర్తులు, చెవిపోగులతో భిన్నంగా కనిపిస్తున్నారు. ఓ క్రూర మృగం లాంటి చేయి ఆయన ముఖాన్ని కప్పి ఉంచడం సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. ఇది ఒక వింత జంతువు లేదా హైబ్రిడ్ జీవిని పోలి ఉండటంతో కథపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెట్‌తో పాన్ వరల్డ్ చిత్రంగా దీన్ని తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. హాలీవుడ్ స్థాయి సాంకేతిక నిపుణులు విజువల్ ఎఫెక్ట్స్ కోసం పనిచేయనున్నారని సమాచారం. ఈ సినిమాలో అల్లు అర్జున్ సరసన దీపికా పదుకొణే కథానాయికగా నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. వీరితో పాటు రష్మిక మందన్న, మృణాల్ ఠాకూర్, జాన్వీ కపూర్, రమ్యకృష్ణ వంటి భారీ తారాగణం కూడా భాగం కానున్నారని వార్తలు వస్తున్నాయి. ఇక 'రాకా' అనే పదానికి రాక్షస శక్తి లేదా క్రూరత్వం అనే అర్థాలు ఉండటంతో, బన్నీ నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపిస్తారా? లేక ఇది ఏదైనా సోషియో-ఫాంటసీ కథాంశమా? అని అభిమానులు, నెటిజన్లు అంచనాలు వేస్తున్నారు. దర్శకుడు అట్లీ చివరి నిమిషం వరకు టైటిల్‌ను గోప్యంగా ఉంచి, నేరుగా పుట్టినరోజున ప్రకటించడంతో ఈ ప్రాజెక్ట్‌పై హైప్ మరింత పెరిగింది.



# నేను అంత తక్కువ వాడినా అనిపించింది

## : హీరో శర్వానంద్ ఆవేదన


టాలీవుడ్ చార్మింగ్ స్టార్ శర్వానంద్ తన కెరీర్‌లో ఎదురైన అత్యంత కష్టమైన దశ గురించి ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. షూటింగ్ సమయంలో జరిగిన ప్రమాదం, ఆ తర్వాత ఎదుర్కొన్న ఒంటరితనం తనను ఎంతగానో కలిచివేసిందని ఆయన వెల్లడించారు.

'జాను' సినిమా షూటింగ్ సమయంలో థాయ్‌లాండ్‌లో స్కైడైవింగ్ శిక్షణ తీసుకుంటుండగా శర్వానంద్‌కు ఘోర ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఆయన భుజం ఎముక విరిగిపోయింది. దీని కోసం అత్యంత క్లిష్టమైన సర్జరీ చేయించుకోవాల్సి వచ్చింది. దీని గురించి శర్వానంద్ మాట్లాడుతూ... సినిమా కోసం ప్రాణాలకు తెగించి సాహసం చేసినా, పరిశ్రమలో గానీ, బయట గానీ ఎవరూ పెద్దగా పట్టించుకోకపోవడం తనను బాధించిందని శర్వానంద్ అన్నారు. "పెద్ద హీరోలకు చిన్న దెబ్బ తగిలినా సోషల్ మీడియాలో రచ్చ జరుగుతుంది. కానీ నేను అంత పెద్ద సర్జరీ చేయించుకున్నా ఎవరూ స్పందించలేదు. నేను ఇండస్ట్రీలో అంత తక్కువ వాడినా అనిపించింది" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ఆ సమయంలో ఎదురైన పరిస్థితి తనను మానసికంగా కుంగదీసిందని, తన కష్టానికి తగిన గుర్తింపు లభించలేదనే బాధ ఇప్పటికీ ఉండిపోయిందని పేర్కొన్నారు. శర్వానంద్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆయన పడిన కష్టాన్ని గుర్తించిన నెటిజన్లు, అభిమానులు శర్వానంద్‌కు మద్దతుగా నిలుస్తున్నారు.

# నాని కెరీర్‌లోనే ఫాస్టెస్ట్ హిట్..


# ఆయా షేర్ హిస్టరీ!

నేచురల్ స్టార్ నాని నటిస్తున్న తాజా సినిమా ది ప్యారడైజ్ మరోసారి ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఈ సినిమాలోని ఫస్ట్ సింగిల్ ఆయా షేర్ రిలీజైన కొద్ది రోజుల్లోనే అద్భుతమైన రికార్డును సొంతం చేసుకుంది. ఈ పాట 100 మిలియన్ వ్యూస్‌ను అత్యంత వేగంగా చేరుకోవడం ద్వారా నాని కెరీర్‌లో కొత్త మైలురాయిగా నిలిచింది. గతంలో నాని సినిమాలకు వచ్చిన సాంగ్స్ కంటే ఈ సాంగ్ అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించడం విశేషం. మాస్ లో పెరిగిన నాని ఇమేజ్ ఈ సాంగ్ లో నాని కనిపించిన రగ్గడ్ అవతార్ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. జడల్ అనే పాత్రలో ఆయన చేసిన ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఎనర్జిటిక్ డాన్స్ మూమెంట్స్ అభిమానులను మంత్ర ముగ్ధులను చేస్తున్నాయి. సోషల్ మీడియాలో ఈ పాటకు వస్తున్న రెస్పాన్స్ చూస్తుంటే, నాని మాస్ ఇమేజ్ మరింతగా బలపడిందని స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా యూత్ లో ఈ సాంగ్ భారీగా వైరల్ అవుతూ రీల్స్ రూపంలో ట్రెండ్ అవుతోంది. సక్సెస్ ఫార్ములాగా నాని- అనిరుధ్ కాంబో మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్ మరోసారి ఈ సాంగ్ తో తన మ్యాజిక్‌ను చూపించారు. గతంలో అతను అందించిన హిట్ సాంగ్స్ సరసన ఆయా షేర్ కూడా నిలిచిపోయేలా ఉంది. ఈ సాంగ్ బీట్, ఎనర్జీ, మరియు మాస్ ఫీలింగ్ ప్రేక్షకులను థియేటర్లలో ఉర్రూతలూగించేలా ఉండబోతుందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. నాని- అనిరుధ్ కాంబినేషన్ లో ఇప్పటికే పలు హిట్ సాంగ్స్ రాగా, ఇప్పుడు మరోసారి ఈ కాంబినేషన్ సక్సెస్ ఫార్ములాగా మారిందని ఆయా షేర్ సాంగ్ ప్రూవ్ చేసింది




# వాటికి దూరంగా ఉండండి

## : యువతకు రజనీకాంత్ కీలక సూచన



సూపర్‌స్టార్ రజనీకాంత్ యువతను ఉద్దేశించి అత్యంత కీలకమైన, భావోద్వేగపూరితమైన సందేశాన్ని ఇచ్చారు. సినిమాల్లోని సాహసాలను చూసి నిజ జీవితంలో ప్రమాదకర నిర్ణయాలు తీసుకోవద్దని ఆయన హితవు పలికారు. ప్రస్తుత కాలంలో యువత తప్పుడు మార్గాల్లో వెళ్లడంపై రజనీ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా డ్రగ్స్, మద్యం వంటి భయంకరమైన వ్యసనాలకు బానిసలైతే తమ జీవితాలే కాకుండా, వారిని నమ్ముకున్న తల్లిదండ్రుల జీవితాలు కూడా నాశనమవుతాయని హెచ్చరించారు. "క్రమశిక్షణ లేని జీవితం నరకంతో సమానం" అని ఆయన స్పష్టం చేశారు.

సినిమాల్లో హీరోలు చేసే స్టంట్లు చూసి స్ఫూర్తి పొంది రోడ్లపై బైక్ రేసింగ్‌లు చేయడం ప్రాణాపాయమని, అటువంటి పనులకు దూరంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశలో చదువుపైనే పూర్తి నిబద్ధతతో ఉండాలని, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని అన్నారు. అలవాట్లు సరిగ్గా లేని స్నేహితులకు దూరంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి ప్రాథమిక బాధ్యతని గుర్తుచేశారు. తన సినిమాల గురించి మాట్లాడుతూ... అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'జైలర్ 2' షూటింగ్ పూర్తయిందని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. అలాగే సిబి చక్రవర్తి దర్శకత్వంలో, కమల్ హాసన్ నిర్మాణంలో రాబోతున్న 'తలైవర్ 173' ప్రాజెక్ట్ విశేషాలను కూడా పంచుకున్నారు.